నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY

TELUGU DAILY

Friday 12-04-2024 Pages :14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 12 Rs 6.00




20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్


# Chitrapuri Exploitation Episode-2

## Society Evil Influence On Workers Land






Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- No reply for the questions on 'Chitrpuri' channel •Noenvironmental permissions
- HMDA permissions still not completed •Society 'elder' accepted this fact
- Without permissions how can they take up constructions?
- Still how many days this mischief for workers?• Is it correct to construct buildings in buffer zone
- Workers are being exploited •For whom sake 'row houses' built?
- Society has the power of distribution •Four times higher prices than normal practice
- In real estate 10% advance is enough •In Chitrapuri 30% advance is required.
- Construction cost for square feet Rs.6000 •What is the name of the organisation building twin towers?
- Why they are reluctant to expose the name of such organisation
- Can these poor workers get loans?• Within a weak or ten days is it possible to get such huge amounts?
- Society elections are coming nearer. •How far it is reliable to exploit workers?
- Who can give the answers for these questions?

HYDERBAD,NETIDHATHRI: In this colourful cine conjuring world, no body heed the afflictions faced by the workers who are still eking their lives with inadequate incomes. They have been subjecting to exploitation which makes them to remain in poor situation. Since forty years they are facing unfair treatment which still is being continued. Number of workers now reached to old age and still continues to face annoyance in the hands of 'cine

2

# Chitrapuri Exploitation Episode-2

## Society Evil Influence On Workers Land






**Chief Editor**
**Katta Raghavendra Rao**
9063524196, 9908658888

HYDERBAD,NETIDHATHRI:

In this colourful cine conjuring world, no body heed the afflictions faced by the workers who are still eking their lives with inadequate incomes. They have been subjecting to exploitation which makes them to remain in poor situation. Since forty years they are facing unfair treatment which still is being continued. Number of workers now reached to old age and still continues to face annoyance in the hands of 'cine elders'! Now they have treated as outsiders in their own land with denial of shelter. Society people still not showing any humanity on these people and constantly keeping the workers to remain in grief. Why these society people won't treat these poor workers as humans? They are playing with the lives of these workers. Since forty years, these poor cine workers continue to face injustice in the hands of 'elders' and even now they have been facing same situation, seems there are bleak chances to get justice. Along with government, actor belong to Telangana, Prabhakar Reddy gave land for 'Chitrpuri'. Till now how many cine workers belong to Telangana got justice? Now total dominance is under Andhra people. In the name of the society they are enjoying the higher posts and acquiring properties. Is there any end to this unprecedented exploitation of these innocent workers? These are not the inflictions shown the films but in real lives of workers!

Really speaking from the beginning the 'elders' belong to Andhra region fixing limits for themselves and causing for inflictions on poor workers. The sites in Chitrapuri belong to cine workers. Unfortunately society is enjoying privileges as the platform for elders. Now those who are considering themselves as elders entered into the society and occupied those sites which are useful for construction. Now they are telling that, twin towers will build in the land which is not suitable to construct houses. These words are not believable. If we continue to study in dept then the actual fact will comes out. As per the information given by a key personality belong to Chitrapuri, there is no environment permission for such construction. Required permission from HMDA is still not received. This is nothing but deceiving the workers. The site where society wants to construct building is located at buffer zone! It is not reliable to construct buildings in this buffer zone, saying one elder belong to society. Now there prevails controversy in Telangana on the occupation of tanks. No concerned government department give permission to construct houses in buffer zone. It is highly impossible to get permission for such constructions. On the other side, in real business realtors generally collect 10% amount in advance for the allocation flat but in Chitrpuri they are demanding 30% advance! How far it is reliable? No worker has the capacity to pay such huge amount at a time. This is nothing but insincerity of the society against workers and intentionally wants to keep them aside to provide the position of these flats to their favourers. At present in the outskirts of the city, the square feet cost is not more than Rs.4000. Then how they have fixed this price as Rs.6000 per square feet? It is an impossible task for poor workers those who purchased the site with their hard earning money. Why the society reluctant to reveal the name of the company that is going to take up the construction of twin tower project? Why the society is playing hide and seek play? For paying such huge amount the time period set is only ten days! How can the workers pay such higher amount within this short period? Why society is doing like this? For whom sake it is doing? This is nothing but to make injustice to Telangana workers!

Constructionof row houses in Chitrapuri are illegal. The entry of elders and allocation of sites to them are two mistakes committed by society. In entire Chitrapuri even if you make maximum number of house plots, they are not enough for the existing number of cine workers. In such land, how the sites allocated to producers? How row houses constructed? In the place of present row houses, thousands of house plots can be made. For the sake of 250 producers, thousands of workers now subjected to injustice. Those who are responsible for this act must give answers. GHMC issued notices against the construction of these row houses and dismantled some such houses. GHMC issued orders not to construct such row houses. Why these people are reconstructing the row houses which were dismantled by the Municipal officials? Is this not violation of Municipal Act? Once Government has take the decision means, thorough studies have been made and had clear understanding on incidents happen before and after. Then why the producers are taking repairing to those dismantled houses? Is there is no necessity to let know the workers about these developments? Who is responsible for deficit budget of the society? In a land where plots shall be made for thousands of workers, sites allocated to only small number of people means how can society have sufficient budget? Is this society to want to come out of this deficit budget by involving workers in this project? Society elections will be held in near future. For conducting elections also required funds. In this back ground the steps have been taken by society to involve the workers in this project is nothing but to come out of this deficit. With giving permission for the construction of row houses the intention of society cleared that it is favour to producers. When society has not been working for the welfare of poor workers then there is no need of it and hand over this land to Government. Government itself construct two bed room houses and will allocate to workers. Lakhs of workers now struggling lack of own house. They still are living in rented houses. Forty years time is not enough to make justice to workers means, how many years required fulfilling their long unfulfilled wish. If present situation continues, next generation also may not get their plots. Present Government shall keep an eye on these prevailing circumstances in Chitrapuri. Previous government stood in support of cine elders. Really speaking Congress government only allocated land for cine workers. Now again Congress Government is formed under the leadership of Revanth Reddy, which rose hopes among workers. During its tenure Government shall takes steps to make real the long pending dream of workers to have own houses. First of all it required to revamp the society which has been playing with the lives of the workers. Protect the workers from injustice causing to them.

Scan QR to hear and read this news in our Netidhatri

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

శుక్రవారం 12-04-2024 పేజీలు : 14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 12 రూ॥ 6.00




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# ‘మా’ మీ తాతల జాగీరా?!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- నువ్వకాకపోతే..నేను కాకపోతే నువ్వు!
- ఆంధ్రా నటులే అధ్యక్షులా?
- తెలంగాణ నటులు అధ్యక్షులు కావొద్దా!
- మళ్ళీ మంచు విష్ణు ప్రెసిడెంటా?
- జనరల్ బాడీ నిర్ణయమని మళ్ళీ కొత్త కథా?
- మీకు మీరే ప్రకటించుకుంటే అసోసియేషన్ ఎందుకు?
- సభ్యులందరి తీర్మానం లేకుండా ఏకగ్రీవం ఎలా అవుతుంది?
- జనరల్ బాడీ ఏకగ్రీవం చేసేందుకు మా ప్రైవేటు అసోసియేషనా?
- పదేళ్ళు దాటుతున్నా తెలంగాణ నటుల ప్రాతినిధ్యం వుండదా?
- మా అసోసియేషన్ అధ్యక్షుడుగా తెలంగాణ నటులు వద్దా!
- మూడేళ్ళ క్రితం చెప్పిన బిల్డింగ్ ఏదీ?
- మరో ఐదేళ్లు ప్రకటించుకోవడానికి కనీస అర్హత ఏమిటి?
- తెలంగాణ వ్యతిరేకులదే ఇంకా మా లో పెత్తనమా?
- తెలంగాణపై విషం చిమ్మిన మోహన్ బాబును మా నుంచి తరిమేయాలి.
- హైదరాబాద్ తెలంగాణది కాదన్న మోహన్ బాబు మా సభ్యత్వం తొలగించాలి.
- వెంటనే విష్ణును ఆ పదవి నుంచి తొలగించాలి.
- సివిఎల్ లాంటి సీనియర్‌ను ప్రెసిడెంట్ చేయాలి.
- సమైక్యాంధ్ర అన్న చిరంజీవికు కుటుంబానికి మా లో చోటు లేకుండా చేయాలి
- అది ఆంధ్రా అసోసియేషనా?
- తెలుగు సినిమా అసోసియేషనా?
- తెలంగాణ వారికి ప్రాతినిధ్యం లేదా?
- ఎన్నికల లేకుండా విష్ణు ఏకగ్రీవం అయ్యారా?
- మీరు, మీరు కుమ్మక్కై నాటకాలాడుతున్నారా?
- తెలంగాణ కన్నెర్ర చేసేదాకా చూసుకుంటారా?
- మా అధ్యక్ష పదవి తెలంగాణ నటులకివ్వాలి.
- తెలంగాణ వచ్చినా ఇంకా మీ పెత్తనమేనా!
- **తెలంగాణ నటులంతా ఏకం కావాలి.**
- **మా అసోసియేషన్ లో కీలకం కావాలి.**
- **అసోసియేషన్‌లో పూర్తి స్థాయిలో తెలంగాణ నటుల భాగస్వామ్యం వుండాలి**

14లో

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

శుక్రవారం 12-04-2024 పేజీలు : 14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 12 రూ॥ 6.00


## హైదరాబాద్‌లో చల్లబడిన వాతావరణం

### ఈ జిల్లాల్లో నాలుగు రోజులు వర్షాలు..!



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ మేరకు నాలుగు రోజుల పాటు పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం నుంచి ఆదివారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్‌లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 36-26 డిగ్రీల మధ్య ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల గాలులు ఆగ్నేయ దిశ నుంచి వీచే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. మొన్నటి వరకు ఎండలు దంచికొట్టగా.. వడగాలులతో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గురువారం ఉదయం నుంచి నగరంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఆకాశం మేఘావృతమై ఉండగా.. చల్లటి గాలులు వీస్తుండడంతో నగరవాసులకు ఊరట కలిగించినట్లయ్యింది.



# ధాన్యం దళారీలపై ఉక్కుపాదం

- జనగామ మార్కెట్లో నలుగురు ట్రేడర్ల సస్పెన్షన్
- రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదని సీఎం హెచ్చరిక


**హైదరాబాద్,నేటిధాత్రి:**
జనగామ వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ఘటనపై సర్కార్ సీరియస్ అయ్యింది. రైతుల్ని దోచిన వ్యాపారులపై పోలీసులు కేసులు పెట్టారు. కందుకూరి వెంకట్ నారాయణ, సుజాత, ఉషారాణిలపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 10న జనగామ మార్కెట్లో దళారులు పంటను తక్కువ ధరకే కొంటున్నారంటూ రైతులు ఆందోళన చేశారు. నలుగురు ట్రేడర్లు, మార్కెట్ కార్యదర్శి సస్పెండ్ చేశారు అడిషనల్ కలెక్టర్. ఇటు ఇదే ఇష్యూపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించిన ట్రేడర్లపై కేసులు పెట్టాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో జనగామ పోలీసులు కేసులు నమోదు చేశారు. ధాన్యం కొనుగోళ్లల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. ఈ మేరకు సంబంధిత వ్యవసాయ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన ఘటనపై రేవంత్ అధికారులను మందలించారు. రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్‌కి అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కాగా మరోవైపు ధాన్యాన్ని కొనట్లేదని రైతులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. అసలే వేసవికాలం పొలంలో ధాన్యం ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ధాన్యాన్ని కొనాలని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. రైతుల విన్నపంతో ప్రభుత్వం త్వరగా ధాన్యాన్ని కొనాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా తమకు సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.


మన నేటిధాత్రి వార్త దినపత్రిక
అక్షర ప్రయాణం మొదలుపెట్టి
19 వసంతాలు పూర్తి చేసుకొని
20వ వసంతంలోకి అడుగిడిన శుభ సందర్భాన
పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు.
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
తెలుగు డైలీ
వసంతాల అక్షరోద్యమం



మీ...
కట్టా రాఘవేంద్ర రావు, ఎడిటర్
9908658888, 8297779999

# కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది

- లోక్‌సభ ఎన్నికల్లో దానికి బుద్ధి చెప్పాలి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట,నేటిధాత్రి:**
లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కి గట్టిగా బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. కరువు తెచ్చిందని విమర్శించారు. తెలంగాణలో లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు లక్షల రుణమాఫీ అయినా రైతులు ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలి... రుణామాఫీ కానివారు బీఆర్ఎస్‌కి ఓటు వేయాలని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు ఓట్లు కోసం వచ్చే ఆ పార్టీ నేతలను మహిళలు చీపురు కట్టలతో తరమాలాని వార్నిగ్ ఇచ్చారు. గురువారం నాడు చిన్నకోడూరు మండలం పెద్ద కోడూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్ రావు, మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి, జెడ్పీ చైర్మన్ రోజా శర్మ పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో నిర్లక్ష్యం వహించొద్దు.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో వెంకట్ రాంరెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రులు కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య హయాంలో 6 గంటలు మాత్రమే కరెంట్ వచ్చేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 24 గంటల కరెంట్, సాగునీరు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్‌కి లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేస్తే మన కంటిని మనం పొడుచుకున్నట్లేనని ఎద్దేవా చేశారు. సిద్దిపేట అభివృద్ధిని ఓర్వని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావుకి ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. గతంలో దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్ రావు ఏ ఒక్క హామీని ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. అందుకే మొన్నటి అసెంబ్లీ ఆయనను దుబ్బాక ప్రజలు ఘోరంగా ఓడించారని అన్నారు. 10 ఏళ్ల బీజేపీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని.. పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు పెరిగాయని మండిపడ్డారు. బీజేపీ నల్ల చట్టలు తెచ్చి 700మంది రైతులను పొట్టన పెట్టుకుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీకి గులాం గిరి చేస్తే, గులాబీ జెండా పట్టుకున్నోళ్లు జై తెలంగాణ అని నినదిస్తారని హరీశ్‌రావు అన్నారు. తాను కలెక్టర్‌గా ఉన్న సమయంలో మెదక్ ఉమ్మడి జిల్లాను ఎంతో అభివృద్ధి చేశానని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి తెలిపారు. ప్రజల ఆదరణతో తాను ఎంపీగా పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నానని చెప్పారు. తాను అంచెలంచెలుగా కలెక్టర్ వరకు ఎదిగానని అన్నారు. తాను ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద బలహీన వర్గాలకు సహాయం అందిస్తానని వెంకట్ రాంరెడ్డి హామీ ఇచ్చారు.



# బీఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలకు ప్రాధాన్యం

- పూలే జయంతి సందర్భంగా స్మరించుకున్న కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో నివాళి అర్పించిన కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, సమసమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. పదేండ్ల తమ పాలనలో సబ్బండ వర్గాల కోసం అమలుచేసిన కార్యక్రమాల వల్ల సామాజిక ప్రగతి కార్యాచరణకు దారితీసిందని గుర్తుచేసుకున్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో వెనుకబడిన సమాజంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ వర్గాల చైతన్యం రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేసిందన్నారు. ఈ మొత్తం క్రమంలో మహాత్మా పూలే స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు. తమ పదేండ్ల పాలన కాలంలో అమలైన పథకాల కార్యాచరణ బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం చేసిందని తెలిపారు. అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. అదే స్ఫూర్తి, కార్యాచరణ కొనసాగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో బహుజనులు సమానత్వం సాధించేలా కృషి చేయడమే పూలేకు ఘన నివాళి అన్నారు. కాలంతో సంబంధం లేకుండా చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పూలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కులవివక్ష, అసమానతలపై ఆనాడే పూలే పోరాడారని చెప్పారు. విద్యతోనే సమానత్వం వస్తుందని, సావిత్రిబాయితో కలిసి అందరికి విద్య అందించేందుకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణలో భవన్‌లో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధసూదన్ చారి, కర్నెప్రభాకర్, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి పూలేకు కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్య అందించామన్నారు. గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై రూ. లక్ష 25 వేలు ఖర్చుచేశామని తెలిపారు. జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం కొనసాగిందని చెప్పారు. ప్రతి పాఠశాలను ఇంటర్మీడియట్ కాలేజీకి అప్‌గ్రేట్ చేశామని, బీసీ విద్యార్థుల కోసం 33 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ. 20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ ఇచ్చామన్నారు. ఈ విషయంలో దళిత, గిరిజన, బహుజన, అగ్రవర్ణ పేదలనే వివక్ష చూడలేదని చెప్పారు. టాటాలు, బిర్లాలు మాత్రమే ముఖ్యంకాదని, తాతలనాటి కులవృత్తులు కూడా అంతే ముఖ్యమని ఆచరణాత్మకంగా వాటికి ఒక్క రూపును, గౌరవాన్ని అందించామన్నారు. దేశమంతా స్కిల్ డెవలప్మెంట్ గురించి మాట్లాడుతున్నప్పుడు.. శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న బహుజన వర్గాల నైపుణ్యం గురించి మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తుచేశారు. అగ్గిపె÷-టటెలో పట్టిన చీర నేసే నేతన్న నైపుణ్యాన్ని తిరిగి గుర్తించామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉన్న అద్భుతమైన నైపుణ్యాన్ని కాపాడి వాటికి భద్రత ఇచ్చి వారికోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. యాదవులు, ముదిరాజులు తమ వృత్తి నైపుణ్యం ద్వారా దేశంలోనే రాష్టాన్ని తమ రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. అదేవిధంగా ఒకప్పుడు ఊపిరి తీసుకునే నేతన్నలను ఈరోజు ఊపిరి పీల్చుకునే విధంగా తయారు చేశామన్నారు. కేసీఆర్ పథకాలతో నేత కార్మికులు నిలబడ్డారని, గీత కార్మికులకు సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఎంబీసీల కోసం వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. దళితబంధు, బీసీ బంధు, రైతుబంధు లాంటి పథకాలు ఆయా వర్గాల దశ మార్చాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. అదేవిధంగా పార్లమెంట్ జనరల్ సీట్లలో సగం బీసీలకే ఇచ్చారని తెలిపారు. తద్వారా బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని చెప్పారు. కేవలం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసమే కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయ అవకాశాల కోసం కూడా పాటుపడుతున్న పార్టీ తమదని చెప్పారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, వారి నుంచి ఓట్లు దండుకునేందుకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ పూలే పేరుతో రూ. 20 వేల కోట్లతో బీసీ సబ్ ఎ÷-లాన్ పెడతామన్నారని, అయితే ఓట్ ఆన్ అకౌంట్ బ్జడెట్‌లో ఒక్క రూపాయి కేటాయించలేదని చెప్పారు. రానున్న బ్జడెట్‌లో రూ. 20 వేల కోట్లు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఓబీసీలకు ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పారని, ఆ మాటను నిలుపుకోవాన్నారు. బీసీలకు అంతర్జాతీయ స్థాయి గురుకులాలు పెడతామ న్నారని, మండలానికి ఒకటి చొప్పున వెంటనే ప్రారంభించాలన్నారు. రాబోయే మూడేండ్లలో ద్విశతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే సమున్నత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీలో జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తమ నాయకురాలు కవిత డిమాండ్ చేశారని గుర్తుచేశారు. బీసీల విషయంలో కేవలం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన హామీలని ఆచరణలో పెట్టాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.



# స్థిరమైన పాలన బీజేపీకే సాధ్యం


### జీపు యాత్ర ప్రారంభించిన కిష్ రెడ్డి

హైదరాబాద్,నేటిధాత్రి:
దేశంలో స్థిరమైన పాలన కోసం భాజపాను గెలిపించాలని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో ఆయన జీప్ యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ఫ్యూలు, మతకలహాలు, అవినీతి కుంభకోణాలేనని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే.. దేశంలో మళ్లీ కుటుంబ పాలన వస్తుందన్నారు.

# కాంగ్రెస్ నాయకులను తరిమికొడుతాం

**సూర్యాపేట,నేటిధాత్రి:**
కాంగ్రెస్ నాయకులు మాదిగ పల్లెలకు వస్తే తరిమికొడుతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీపై మాదిగలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు.

మాదిగ పల్లెలకు ప్రచారానికి రాకపోవడం కాంగ్రెస్‌కు మంచి చేయదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాల లకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారనేది అక్షర సత్యమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మాదిగలకు మూడు పార్లమెంట్ టికెట్లు ఇవ్వకుంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. చెప్పుకోవడానికే మాదిగలలో దామోద రాజనర్సింహానికి పదవి ఇచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ భవన ఆవిష్కరణ ఆహ్వాన



పత్రికలో దామోదర రాజనర్సింహ పేరు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్‌కు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మాలలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ సంఘటనలతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. ఆ పార్టీ నేతలు మాదిగ పల్లెలకు వచ్చి ఓట్లు ఎలా అడుగుతారో చూస్తామన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
12-04-2024 శుక్రవారం

# రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
డ్రగ్స్ కట్టడిలో పోలీసులు దూకుడు పెంచారు. విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. తాజాగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్‌ను ఎస్‌వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 5 కిలోల ఓపియం, 24 గ్రాముల హెరాయిన్ స్వాధీనం చేసుకొని ఏడుగురు నిందితులను ఎల్‌బీ నగర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి కంటైనర్, 8 బైకులు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డ్రగ్స్‌కు బానిసలై జీవితాల్ని నాశనం చేసుకోవద్దని పోలీసులు యువతకు సూచించారు. ఎవరైనా డ్రగ్స్ అమ్మినా, కొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఘనంగా మహాత్మా జోతి బా ఫూలే 197వ జయంతి



**గణపురం, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో చీఫ్ ఇంజనీర్ ముస్త్యాల సిద్ధయ్య గారి ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే 197 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు చీఫ్ ఇంజనీర్ పూలే గారి గురించి మాట్లాడుతూ జననం: 11- 04 -1827 పూణె పట్టణం,మహారాష్ట్ర, మరణం 1890 నవంబరు 28,(జీవిత కాలం, 63 యేండ్లు) ప్రధాన అభిరుచులు నీతి శాస్త్రం, మానవతావాదం, బడుగు బలహీన వర్గాలకువిద్య నేర్పడం, సంఘ సంస్కరణ, కుల నిర్మూలన, థామస్ స్పెయిన్,రచించిన ఉమెన్ రైట్స్ హక్కులు అనే పుస్తకం చదవడం వలన ప్రభావితం అయ్యారు. అతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న , ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ స్పీకర్స్ ఆఫ్ ట్రూత్) అనే సంస్థను ఏర్పాటు చేశాడు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో మహాత్మా ఫులే, భారత దేశంలోనే మొట్టమొదటి వ్యక్తిగా పరిగణించబడ్డాడు. ఆయన భార్య "సావిత్రిబాయి ఫులే" భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ఈ దంపతులు భారత దేశంలో బలహీన వర్గాల విద్యకు,మహిళ విద్యకు మార్గదర్శకులు. మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే సంకల్పంతో ప్రసిద్ది చెందాడు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 లో పూనాలో ప్రారంభించారు. ఆయన వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి మహానియా జంట. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయన. భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడెట్కన జ్యోతీబా ఫులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని వ్యవసాయ తోట మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడు. కాలక్రమేణా పీష్వా పరిపాలనాకాలంలో పూల వ్యాపారం చేయడంవల్ల వారి ఇంటి పేరు ఫులే గా మార్పు చెందింది. జోతిరావ్‌కి సంవత్సరం వయస్సు రాకుండానే తల్లి తనువు చాలించింది. 7 సంవత్సరాల వయస్సులో ఫులే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించాడు. తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్ళినప్పటికీ ఫులేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతిరోజూ నిద్రకుపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునే వాడు. జ్యోతిరావు ఫులే చదువుపట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి ప్రక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జోతిరావ్ తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. ఆయన1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు సదాశివ భిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణునితో ఫులే పరిచయం జీవితకాల స్నేహంగా మారింది. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపెట్క జ్ఞానాన్ని సంపాదించాడు ఫులే. జోతిరావ్‌కు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజి, జార్జ్ వాషింగ్టన్‌ల జీవితచరిత్రలు ప్రభావితం చేయడంవల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయి. థామస్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది. అమెరికా స్వాతంత్ర్యపోరాటం అతనిని ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వపు విలువలెట్కన స్వేచ్ఛ, సమానత్వం గురించి లోతుగా ఆలోచింపచేసింది. లిగులాంగిరి, పూణే సత్య సోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, ఛత్రపతి శివాజీ, రాజ్‌భోంస్లే యాంఛ, విద్యాకాథాతిల్, బ్రాహ్మణ్ పంతోజి మొదలెట్కనవి మహాత్మ ఫూలే ముఖ్య రచనలు. 13 ఏళ్ళ ప్రాయంలో జోతిరావ్‌కి 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగింది. విద్యాభ్యాసం పూర్తయినతర్వాత ఆయన తన కుటుంబవ్యాపారమైన పూలవ్యాపారం ప్రారంభించాడు. 1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో ఫూలే, బిసి 'మాలి' కులానికి చెందిన వాడవడం వల్ల కులవివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపెట్క పోరాడాలని నిశ్చయించుకున్నాడు, కుల విధానంలో ఆయన బ్రాహ్మణులను విమర్శించడమే కాకుండా సమాజంలో వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడు. జ్ఞాన సంపదకు అందరికీ అవకాశం ఇవ్వక పోవడానికి ఆయన అభ్యంతరం తెలిపాడు. బ్రాహ్మణాధిపత్యాన్ని వ్యతిరేకించవలసినదిగా సామాన్యుల్ని ప్రోత్సహించాడు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని ఫూలే భావించాడు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు. 1948 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అంటరానివారిని కూడా బోధించవలసిరావడంతో ఉపాధ్యాయు లెవరూ ముందుకు రాలేదు. చివరకు జోతిరావ్‌ఫూలే తనభార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు, పాఠశాల నిర్వహణలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేశాడు. అయినా పట్టు వదలక తన మిత్రులెట్కన గోవింద్, వల్వేకర్‌ల సహాయంతో పాఠశాలను పునఃప్రారంభించాడు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851-52లో మరో రెండు పాఠశాలలు స్థాపించాడు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడాన్ని ఫూలే విమర్శించేవాడు. ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్ళి చేయడంవల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యేవారు. వీరు మళ్ళీ వివాహం చేసుకోవడానికి సమాజం అంగీకరించేదికాదు. అందువల్ల వితంతు పునర్వివాహాల గురించి ఫూలే ప్రజల్లో చెట్కతన్యం తీసుకువచ్చాడు. స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు. 1864లో "బాలహత్య ప్రధిబంధక్ గృహ" స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. దేశంలోనే ఇటువంటి కేంద్రం స్థాపించడం ఇదే మొదటిసారి. 1872లో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుణ్ణి ఫూలే దత్తత తీసుకున్నాడు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని ఫూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్ట మొదటి సంస్కరణోద్యమం. శూద్రులను బ్రాహ్మణ చెర నుండి కాపాడటమే ఈ ఉద్యమ ముఖ్య ఉద్దేశం. ఈ సంస్థ సభ్యులు పురోహితుల అవసరం లేకుండానే దేవుణ్ణి పూజించేవారు. కుల, మత వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించేవారు, 1891లో ప్రచురించిన సార్వజనిక్ ధర్మపుస్తక్ మత, సాంఘిక విషయలపెట్క ఫూలే అభిప్రాయాలను తెలియచేస్తుంది. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను ఫూలే విమర్శించాడు. సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించాడు. 1853లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవాసదనం ప్రారంభించాడు. ఈ తరహాలో ఒక భారతీయ హిందువు ఒకసంస్థను ప్రారంభించడం అదే మొదటిసారి. 1968లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు. 1869లో "పౌరోహిత్యం యొక్క బండారం" పుస్తక రచన చేశాడు. 1871 సత్యశోధక సమాజం తరఫున 'దీనబంధు' వార పత్రిక ప్రారంభించాడు. 1880లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోఖాండేతో కలసి రెట్కతులను, కార్మికులను సంఘటితం చేసేందుకు ప్రయత్నించాడు. 1873లో 'గులాంగిరి' (బానిసత్వం) పుస్తకం ప్రచురించాడు. దీనిలో బ్రాహ్మణీయ అమానుష సూత్రాలను, శూద్రులు- అతి శూద్రులపెట్క బ్రాహ్మణీయుల క్రూర వెట్కఖరిని ఫూలే తులనాత్మకంగా పరిశీలించాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించాడు. 1883 కల్టివేటర్స్ విప్‌కార్డ్ (సేద్యగాడిపెట్క చెర్నకోల) పుస్తక రచన పూర్తిచేశాడు. ఏప్రిల్‌లో బొంబాయిలో జరిగిన ఒక సమావేశంలో పుస్తకాన్ని వినిపించాడు. 1885లో సత్యసారాంశం ప్రచురించాడు. ఇదే సయంలో ప్రచురితమైన తన హెచ్చరిక (వార్నింగ్) బుక్‌లెట్‌లో ప్రార్థనా సమాజం, బ్రహ్మసమాజం తదితర బ్రాహ్మణీయ సంస్థలమీద తీవ్ర విమర్శలు చేశాడు. 1891లో ఫూలే రచించిన 'సార్వజనిక్ సత్యధర్మ పుస్తకం' ఆయన మరణాంతరం ప్రచురితమైంది. ఇందులో చాతుర్వర్ణ వ్యవస్థను దుయ్యబట్టాడు. మద్యపానాన్ని వ్యతిరేకించి, 1888లో మున్సిపాలిటీ అధ్యక్షునికి మద్యం షాపులను మూసి వేయవలసిందిగా ఉత్తరం వ్రాశాడు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల "సార్వజనిక్ సత్యధర్మ పుస్తకంలో" కుటుంబ సృష్టి, నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించాడు. ప్రతి ఒక్కరికి సమాన స్వేచ్ఛ హక్కును తీర్మానించాడు. 1879 చివర్లో 'దీనబంధు' వారపత్రికను ముంబయిలో స్థాపించాడు. దీనిలో రెట్కతులు, కార్మికుల సమస్యలు, బాధలు వివరించేవాడు,శెత్కర్యాచ అస్సోడ్ పుస్తకం సామాజిక ప్రాముఖ్యం గలది.భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దార్శ నికుడు ఫూలే. దుర్మార్గమైన కులవ్యవస్థ సమూలంగా నిర్మూలన కావాలని ఆయన కోరుకున్నాడు. ఆయన ఆలోచనలరి, విశ్లేషణకి 'గులాంగిరి' అద్దం పడుతుంది. మనుషుల చుట్టూ బ్రాహ్మణులు చుట్టిన దాస్యపు సంకెళ్ళ నుండి వాళ్ళు విముక్తికావడం, తోటి శూద్రుల నిజపరిస్థితిని బహిర్గతం చేయడం, ఇవి ఏ కాస్త విద్యనెట్కనా నేర్చిన శూద్రసహోదరుల కర్తవ్యాలు. ప్రతిగ్రామంలోనూ శూద్రులకు పాఠశాలలు కావాలి. కానీ వాటిలో బ్రాహ్మణ ఉపాధ్యాయులు మాత్రం వద్దన్నాడు. దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాలలాంటి వాళ్ళు అని చెప్పాడు. మహాత్మాఫూలే ఆధునిక భారతదేశ సమాజంలో అందరికంటే గొప్ప శూద్రుడు. హిందూ సమాజంలో అగ్రకులాలవారి బానిసలుగా బతుకుతున్న కిందికులాల వారిలో తమ బానిసత్వంపట్ల ఆయన చెట్కతన్యం రగిలించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ ఫూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. దక్షిణాఫ్రికా జాతీయోద్యమ నాయకుడు "నెల్సన్ మండేలా" భారతదేశ పర్యటనకు వస్తున్న సందర్భంలో ఆ మహనీయునికి సమర్పించాలని నిర్ణయించు కొన్న గౌరవ కానుక మహాత్మ ఫూలే రచించిన మహత్తర గ్రంథం 'గులాంగిరి' సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసినకృషికి ఆయనకు 'మహాత్మ' బిరుదు ఇచ్చారు దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ ఫూలే 1890 నవంబరు 28న కన్నుమూశాడు భారత దేశ సబ్బండ కులాల సామాజిక మార్పుకోసం తన జీవితకాలాన్ని త్యాగం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే నేడు మహాత్మా జ్యోతి రావు పూలే 197 వ జయంతి సందర్భంగా... ఆ మహనీయుని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు మరియు ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు కుల సంఘాల నాయకులు, అన్ని ట్రేడ్ యూనియన్ మరియు అర్టిజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు



**చిట్యాల, నేటిధాత్రి:**
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బొట్ల రమేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు చిట్యాల మండల కేంద్రంలో స్థానిక జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో అతనితో పాటు చదువుకున్న 2008 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి మిత్ర బృందం, తమ వంతు సహాయంగా 38200/- రూపాయల ఆర్థిక సహాయాన్ని రమేష్ కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. అదేవిదంగా ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్ రఘుపతి ఓంకార్ కర్ణాకర్ నరేష్ చంద్రమౌళి సురేష్ కిరణ్ శ్రీకాంత్ కార్తీక్ సాగర్ రాజేష్ నవీన్ అశోక్ ప్రవీణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బి కాలనీ 3వ ఫేస్ కట్టా వారి సేవా కేంద్రం వద్ద జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలు



**కూకట్పల్లి, నేటిధాత్రి:**
ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విశ్రాంత డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ యంపరాల సాంబశివరావు ముఖ్య అతిధులుగా విచ్చేసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భముగా యంప రాల సాంబశివరావు మాట్లాడుతూ.....మ హాత్మ జ్యోతిరావు పూలే నవయుగ వైతా ళికుడుగా,సంఘసంస్కర్తగా,సామాజికతత్వవేత్తగా,బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతిగా,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని, సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసారని,కుల వివక్షకు వ్యతిరే కంగా పోరాడిన ధీశాలి అని,కుల వివక్ష,పితృ స్వామ్య భావజాలానికి వ్య తిరేకంగా పోరాటం చేసి,బాలిక విద్య,స్త్రీ హక్కులు,వితంతుల పునర్వివాహానికి కృషి చేసి.. బల హీన వర్గాల సామాజిక న్యాయం, సాధికారతకు పరితపించిన గొప్ప సాంఘిక విప్లవకారుడు మహాత్మా శ్రీ జ్యోతిరావు గోవిందరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమములో మహానుభావుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు కట్టా నరసింగ రావు,కొల్లా శంకర్,వెంకట్రావు,అత్తో ట శివరామకుమార్,ఐనంపూడి శివ సత్యన్నారాయణ,వాసిరెడ్డి లక్ష్మి న్నారా యణ, రఘురామ్,వడ్ల మూడి శ్రీనివాసరావు,బండా రుపల్లి శ్రీనివాసరావు,కొండూరు నారాయణరాజు,ముప్పాళ్ల సాంబశి వరావు, సమ్మెట శివకృష్ణ,గౌతం కాంబ్లే,దొరబాబు,సత్యనారాయణ రాజు,సుదర్శన్,శ్రీరాములు తదిత రులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ ఈద్ వేడుకలు!!!

## శాఖపూర్ ఈద్గాలో శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కొప్పుల!!!



**ఎండపల్లి, నేటిధాత్రి:**
మండలంలో ఘనంగా రంజాన్ ఈద్ వేడుకలు జరిగాయి,, ఈ సందర్భంగా శాఖపూర్ ఈద్గాలో మాజీ మంత్రి పెద్దపల్లి బారాస ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు! వెల్గటూర్,ఎండపెల్లి మండలాల్లోని గుల్లకోట, జగదేవ్ పేట, శాఖపూర్, అంబారిపేట, పాతగుడూర్ గ్రామాలలోని ఈద్గాల వద్ద అత్యంత పవిత్రమైన రంజాన్



(ఈద్-ఉల్-ఫితర్) పండుగను పురస్కరించుకుని పెద్దఎత్తున ముస్లిం,మైనార్టీ సోదరులు నమాజ్ నిర్వహించడం జరిగింది. ఈ మాసంలో పవిత్ర దివ్య ఖురాన్ గ్రంథం ఆవిర్భావం జరిగినందున ముస్లిం, మైనార్టీ ప్రజలు అత్యంత పవిత్రమైనదిగా భావించి నెల రోజుల పాటు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి నెలవంక దర్శనమియ్యడంతో ఈద్ ను జరుపుకోవడం ప్రత్యేకత, శాఖపూర్ గ్రామంలో నిర్వహించిన ఈద్ వేడుకల్లో మాజీ మంత్రివర్యులు,పెద్దపల్లి పార్లమెంటు భారాస పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ హాజరై ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, ఇమామ్, మౌజాన్, సదర్, ముస్లీం మతపెద్దలు మహ్మద్ సలీం, రఫీ, ఫకీరోద్దిన్, అనీఫ్, అల్లీ, రహీం, అబ్దుల్లా, అలీం, అబ్బాస్, దస్తగిరి, అంకూస్, హఫీజ్, తాజ్, ప్యార్ మియా, నజీర్, బాబర్, సాదిక్ మరియు ఉమ్మడి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 13న మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని జూకల్ బిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో తేదీ 13/04/2024 రోజున ఉ : 10 గం,, కీ మండల అధ్యక్షులు లిగూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు లిగంద్ర సత్యనారాయణ రావు మరియు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లిడా,, కడియం కావ్య పాల్గొననున్నారు.. కావున చిట్యాల మండలంలోని జిల్లా మండల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు బూత్ ఎన్ రోలర్స్ మరియు బూత్ కమిటీ నాయకులు అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

# జ్యోతిరావు ఫూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్పల్లి, నేటిధాత్రి:**
ఈ సందర్భంగా జనసేన కాంటెస్టేడ్ ఎమ్మెల్యే ప్రేమ కుమార్ మాట్లాడు తూ భారతీయ సామాజిక వ్యవ స్థ, సామాజిక సమానత్వం,మహిళా సాధి కారత,విద్య తదితర అంశాలలో ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్,పసుపు లేటి ప్రసాద్,కలిగినీడి ప్రసాద్,హరీష్ శిరిగినీడి,షణ్ముఖ,మండలి అనిల్,పు లగం సుబ్బు,కావలి వెంకటేష్,వాయు కుమార్ అడబాల,మణికంఠ గన్న భక్తుల, సాయి ప్రసాద్(బీజే వైఎం) కూకట్పల్లి అసెంబ్లీ కన్వీనర్),సాయి మూసా పేట్ డివిజన్ బిజెపి జనరల్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా ఘన నివాళి

**నిజాంపేట, నేటిదాత్రి:**
నిజాంపేట మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు జ్యోతిబాపూలే కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు. అన్నగారిన వర్గాల అభివృద్ధి కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. తన చిన్న వయసులోనే సావిత్రిబా



యి పూలేను పెళ్లి చేసుకొని ఆమెకు చదువు నేర్పిఆమెను భారత దేశానికే మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన ఘనత జ్యోతిబాపూలే అన్నారు. ఆయన ఆశయాలను నెమరు వేసుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మాట బాబు బైండ్ల నందు గుడ్ల బాబు గరుగుల రాజు బండారు చంద్ర%శీ% కిషన్ నాయక్ చందుతదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
12-04-2024 శుక్రవారం



## అలాంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

**హసన్ పర్తి / నేటిధాత్రి:**
హన్మకొండ జిల్లా పట్టణంలో అధిక ధరలో మందులను విక్రయిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి అన్నారు. మీడియాతో మాట్లాడుతూ వైద్యం పేరుతో ప్రజలను దోచుకోవడమే కాకుండా మెడిసిన్ ను అధిక ధరలకు విక్రయిస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పరకాల బీఆర్ఎస్ నాయకులు

**పరకాల నేటిధాత్రి :**
గురువారం రోజున పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఈద్గాలో ప్రత్యేక పార్ధనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డా"మడికొండ శ్రీను, సమన్వయ సమితి సభ్యులు దగ్గు విజేందర్ రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి,కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్,గొర్రె



స్రవంతి రాజు, దామెర మొగిలి,శనిగరపు రజని నవీన్,పంచగిరి శ్రీను (మాజీ పిఎసియస్ డైరెక్టర్),నక్క చిరంజీవి మాజీ మార్కెట్ డైరెక్టర్,సోషల్ మీడియా కన్వీనర్ బండి రమేష్ గౌడ్, ఏకు సుభాష్,బండి వెంకటేష్,బొచ్చు కర్ణాకర్, తెలంగాణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మురుగు కష్టాలు తీరేదెన్నడో!

- డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు
- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు


**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలం కేంద్రం నుండి శాయంపేట ఆత్మకూరు రోడ్డు మార్గం వేశారు కానీ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు అంత రోడ్డు పైనే ప్రవహిస్తూపోతుంది. మురుగు నీరు నిల్వ ఉండి వాసన వెదజల్లుతుంది కాబట్టి ఎప్పుడు ఎలాంటి రోగాల బారినపడాల్సి వస్తుందోనని నివసించే ఇంటి ముందు మురుగునీరు ఉన్నప్పుడు తమ తలరాతలు ఇంతేనని పగలు రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తున్నడంతో మలేరియా ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు నిరంతరాయంగా రోడ్డుపైన ప్రవహిస్తున్న మురికి నీరు ఇళ్లలో మార్గంలో నీరు నిల్వ ఉండి దోమల వ్యాప్తి వృద్ధి చెందుతుంది. అధికారులు ఇదే రోడ్డు కూడా వెళ్తున్న పట్టించుకునే వారే కరువయ్యారని ప్రజలు అంటున్నారు. దీనితో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు రోడ్డుపై రోజుల తరబడి నీరు ప్రవహించడంతో దోమలు వ్యాప్తి చెందుతాయని ఫలితంగా సమీప ఇండ్లలో ఉంటున్న వారు తీవ్ర అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైపల్యం చెందడానికి ఈ ఘటనే నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యను పరిష్కరించండి : బాసని కవిత



శాయంపేట ఆత్మకూరు ప్రధాన రహదారిపై నివాసం ఉంటున్న కుటుంబం దీనాగాధ. ఇండ్ల నుంచి మురికి నీరు ప్రధాన రహదారిపై ఏరులై పారుతోంది వాహనదారులు,పాదా చార్యులు అధికంగా నడవడం వల్ల మురుగు వాసనను భరించలేక నరకయాతన అనుభవి స్తున్నారు. ప్రతిరోజు ప్రజా ప్రతినిధులు అధికారులు ఇదే రోడ్డు గుండా వెళ్తున్న పట్టించుకునే వారే కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణ చొరవ చూపి డ్రైనేజీ వ్యవస్థను నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**నర్సంపేట,నేటిధాత్రి :**
ముస్లింల పవిత్ర పండుగైన రంజాన్ పండుగను ఆ మతస్థులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మాదన్నపేట రోడ్డుకు గల ఈద్గా యందు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ మాసం మొదలైన నాటి నుండి 30 రోజులు ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు మంగళవారం నెల వంకను చూసి వారి యొక్క భక్తిని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో రంజాన్ ప్రత్యేకత తరాబి నమాజును పట్టించి 31 వ రోజున ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక నమాజ్ ఈద్గాలో జరుపుకున్నారు. ఈ నమాజ్ ను ముస్లిం మత గురువు ఇమామ్ హబీబుల్ రహమాన్ చేపట్టారు. అనంతరం పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. వివిధ కారణాలతో చనిపోయిన బంధువుల పేరుపై దానధర్మాలు చేస్తూ ముస్లిం స్మశాన వాటికకు వెళ్లి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా కుల మతాలకతీతంగా ఒకరికొకరు స్నేహభావం ప్రేమను చాటుకుంటూ అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుకున్ననారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్



జావిద్, జామా మజీద్ సదర్ మహ్మద్ నబీ సాబ్, కార్యదర్శి మహమ్మద్ హబీబ్, మహమ్మద్ మసూద్ అలీబేగ్, మహ్మద్ అయు ఖాన్, మహమ్మద్ నూమాన్, మహమ్మద్ యూసుఫ్, మహమ్మద్ సమ్ దాని తదితర ముస్లింలు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :**
రంజాన్ పర్వదినం సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ పరిధిలోని మామునూర్ క్యాంప్ లోని ఈద్ -గా - గుల్షన్ దర్గా లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన





పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించి ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అలాగే నేను ఈ ప్రాంతం నుంచి పెరిగి ఉన్నత విద్యలను అభ్యసించి నా చిన్నతనం నుంచి ఎన్నో క్రీడలో పాల్గొన్ని ఒక హకీ ప్లేయర్ గా అంతర్జాతీయ స్థాయిలో వెళ్లడం నాకు చాలా ఆనందకరమని మరియు ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడం నాకు చాలా సంతోషకరమని వారు రంజాన్ పండుగ సందర్భంగా తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఈదుల అరుణ విక్టోరియా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింత ప్రకాష్ ముస్లిం పెద్దలు బాబా భాయ్, జమీర్, సిధిక్,అఫ్జల్, ఎం.డి సర్వర్, ఎం.డి నయీముద్దీన్ ముస్లిం సోదరులు మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

### దళిత ప్రజా సంఘాల అధ్వర్యంలో
## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**నర్సంపేట,నేటిధాత్రి :**
మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు నర్సంపేట పట్టణంలోని నెహ్రూ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యవేదిక కో కన్వీనర్ తడుగుల విజయ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా నర్సంపేట మున్సిపాలిటీ చైర్మన్ రజనీకిషన్,టిపిసిసి మెంబర్ పెండెం రామానంద్,ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు,కో కన్వీనర్ దళిత రత్న కల్లేపల్లి ప్రణయదీప్ హాజరై మాట్లాడుతూ సమాజంలో అణిచివేతకు, అవకాశాలకు దూరమై కుల వివక్షతను ఎదుర్కొనే దళిత బహుజన వర్గాలకు ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆనాటి సమాజంలో విద్య నేర్చుకోవడం కొన్ని వర్గాలకే పరిమితం, సమాజంలో మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు అంటరానితనం మహిళలు విద్యకు దూరం ఉండడం ఎక్కువగా ఉండేది, వీటన్నిటి నిర్మూలనకు విద్య నేర్చుకోవడం ఒకటే మార్గమని



మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు భావించి విద్యా వ్యాప్తికి జీవితాంతం కృషి చేశారు అని అన్నారు. సమాజంలో సగభాగమైన మహిళలు విద్య నేర్చుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని తన భార్య సావిత్రిబాయి పూలే మహిళా విద్యాభివృద్ధికి వినలేని కృషి చేసిందని అన్నారు. పూలే చూపిన మార్గం ప్రతీ ఒక్కరూ అనుసరిస్తూ సమాజ నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు జ్యోతిరావు పూలే దంపతుల జీవిత చరిత్రలు తెలియజేయాలని ఆయన చేసిన కృషిని మరువలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక కో కన్వీనర్ దళిత రత్న గుంటి వీర ప్రకాష్, ప్రజా సంఘాల నాయకులు జనగాం కుమారస్వామి, ఎల్లన్న, పంజాల రాజు సదానందం, ప్రభుత్వ ఉపాధ్యాయులు పెండెం భాస్కర్ రఘుపతి, కాసుల రవీందర్, గిరి గాని శ్రీనివాస్ బోయిని నారాయణ, డి.ఎస్.పి నాయకులు, మరియు శ్రీకాంత్, రాజు యాదవ్ ఆబోతు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్ము రవికి గజమాలతో సత్కారం



**చేర్యాల, నేటిధాత్రి :**
చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన కొమ్ము రవి కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆకునూరు గ్రామంలో కొమ్ము రవి ని గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఎండీ. హైమద్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హైమద్ మాట్లాడుతూ.. ఆకునూరు గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన కొమ్ము రవి నాటి నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ అంచలంచలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం దక్కడం సంతోషకరమన్నారు. ఆయన ఎన్నికకు కృషి చేసిన జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్లు చెవిటి లింగం, ముస్త్యాల తార-యాదగిరి, కాంగ్రెస్ ఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, మెంటే ఉపేందర్, నీలం సన్ని, ఘనపురం వెంకటేష్, రాజు, శ్రీనివాస్, కృష్ణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలోమహాత్మ జ్యోతిరావు పూలేగారి 197వ జయంతి

**చేర్యాల, నేటిధాత్రి:**
చేర్యాలలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా చేర్యాల అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ సంక్షేమ సంఘం మరియు అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు భారతదేశ మొట్టమొదటి సంఘసంస్కర్తలని పేర్కొన్నారు. ఈ దేశపు మూలవాసులను బానిసలుగా చేసిన విధానాన్ని మహాత్మ జ్యోతిరావు పూలే గారు తూర్పారాబట్టారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు చేసిన పోరాటం చేసిన విధానాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్తాల నాగేశ్వరరావు,జి. బాబు, మల్లిగాడు శ్రీనివాస్. మల్లిగారి బాబు. లింగం, రామగళ్ళ నాగరాజు భూమిగారి దామోదర్ , నవ జీవన్. కర్రొల విజయ్. నరేష్ ఎర్రోళ్ల రమేష్ , చుంచు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**నల్లబెల్లి, నేటిధాత్రి :**
ముస్లింల పవిత్ర పండుగైన రంజాన్ పండుగను గురువారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ప్రక్కన గల ఈద్గా యందు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకల ను ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ మాసం మొదలైన నాటి నుండి 30 రోజులు ఉపవాస దీక్షలు చేపట్టి న ముస్లిం సోదరులుమంగళవారం నెల వంకను చూసి వారి యొక్క భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో రంజాన్ ప్రత్యేకత తరాబి నమాజును పట్టించి 31 వ రోజున ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక నమాజ్ ఈద్గాలో జరుపుకున్నారు. ఈ నమాజ్ ను మత గురువు రషీద్ అన్వర్ ఆధ్వర్యంలో చేపట్టి పండుగ యొక్క ప్రాముఖ్యతను ముస్లిం సోదరులకు తెలియజేశారు అనంతరం వివిధ కారణాలతో చనిపోయిన బంధువుల పేరుపై దానధర్మాలు చేస్తూ ముస్లిం కబ్రాస్తాన్ వద్దకు వెళ్లి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ సందర్భంగా కుల మతాలకతీతంగా ఒకరికొకరు స్నేహభావం ప్రేమను చాటుకుంటూ అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఎండి షబ్బీర్ , ఎండి నన్నేసాహెబ్ , సద్దాం, హైమద్, అక్బర్, నాసర్, వాజిద్, చాంద్ పాషా, యాకూబ్, రఫీ, అంకుస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పంట చేనులు

- సాయం కోసం ఎదురు చూపు
- ప్రభుత్వమే నష్టపరిహారం అందించాలి
- రైతుల ఆవేదన

**శాయంపేట, నేటిధాత్రి :**
శాయంపేట మండల కేంద్రంలో కళ్ళముందు పంటలు ఎండిపోతున్నాయి. సాగుదల చేస్తున్న కౌలు రైతులు పంటలు వేసి అనేక మంది రైతులు నష్టపోయారు ఆరుగాలం శ్రమించి పంటలు పండించేందుకు అనేక ప్రయత్నాలు చేసిన సాగునీరు అందక రైతులు పరిస్థితి దయహీనంగా మారింది. ఈ తరుణంలో మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలంటూ సర్కార్లను రైతులు వేడుకుంటున్నారు గత పదిహేనులుగా వ్యవసాయం పండగలగా మారింది. ఈ ఏడాది నుంచి రైతులను కష్టాలు వెంటాడుతున్నాయి. భూగర్భ జలాలు రోజురోజుకు తగ్గిపోతుంది వేసిన మొక్కజొన్న





పంటలు ఎండిపోతున్నాయి కనీసం మొక్కజొన్న పాలు పోసుకొని దశలో నిలువుతా ఎండి పోతుంది. వ్యవసాయం చేసి అప్పులను ఎలా కట్టాలో తీర్చలేక అర్థం కాని పరిస్థితి నెలకొంది. రుణాలు ఇచ్చే వ్యవసాయ బాకీలను వెంటాడుతున్న క్రమంలో యా సంగి పంటను వేసి బాకీలు తీర్చాలనుకున్నాం కానీ రైతన్నలు కళ్ళ ఎదుట ఎండిపోతున్న పంటలు చూసి దుఃఖిస్తున్నారు. మండల కేంద్రంలో ఎస్సారెస్పీ కాలువ ఆధారంగా 500 ఎకరాలు పూర్తిగా ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అధిక మొత్తంలో రైతులు పాల్గొన్నారు

### పంటలు ఎండిపోయాయి..

శాయంపేట రైతు సతీష్, మురళి ,రవీందర్ రెడ్డి మొదలగు 50 ఎకరాల భూమిలో మొక్కజొన్న ఎస్సారెస్పీ కాలువ ఆధారంగా సాగుదల చేశారు. కానీ కాలువ రాకపోవడంతో కంకి పి చుదశలో దశలో నీళ్లు అందక ఎండిపోతున్నది. భూమిని కవులు కాబట్టి సాగుదల చేస్తున్న కౌలు రైతుల ఆవేదన మమ్మల్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.

## పెద్దమ్మ ఆలయం వద్ద మహా యజ్ఞం



**నిజాంపేట, నేటిధాత్రి:**
మండల కేంద్రంలో గల శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.. ఈ మేరకు దేవాలయం వద్ద గురువారం యజ్ఞ కార్యక్రమాన్ని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యజ్ఞ కార్యక్రమంలో దంపతులు కూర్చొని యజ్ఞ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అనంతరం అమ్మవారి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సాయంత్రం పూట పోచమ్మ బోనాలు తీయడం జరిగిందని ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు ఐక్య వేదిక శుభాకాంక్షలు

**వనపర్తి, నేటిధాత్రి :**
రంజాన్ పండుగ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలకు ఐక్యవేదిక సభ్యునికి శుభాకాంక్షలతో పాటు సన్మానం.చేశారు. రంజాన్ పండుగ పర్వదినాన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రతి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఐక్యవేదిక సబ్యుడు టీజేఎస్ ప్రదాన కార్యదర్శి ఎండి షఫీ కి, ముస్లిం మత పెద్ద అన్వర్ మౌలానా సాబ్ కు పవిత్ర మైరూమా శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు బి. రాములు ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఎర్ర శీను, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, దళితర సంఘ రాష్ట్ర నాయకులు గండు శివ, నాగవరం వెంకటేష్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కోఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్, మైనార్టీ నాయకులు వహీద్, స్టార్ రహీమ్, ఖాదర్ షా నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహత్మ జ్యోతీ రావ్ పూలే జయంతి వేడుకలు



**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:**
ఓదెల మండలం కోలనూర్ గ్రామంలో సమాజంలో కులవివక్ష,అంటరానితనంపై పోరాటం చేసి,వెనకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్,నాయకులు బైరి రవి గౌడ్ ,మాజీ వార్డ్ సభ్యులు దోడ్డె శంకర్,సాతురి అనిల్,జీదుల పాపయ్య,మాటెటి గణేష్, పల్లె ప్రశాంత్,సాతురి నరేష్,సాతురి వినయ్ ,మాటురి నర్సయ్య,మాటురి దిలిప్,జీదుల రాజయ్య తదితరులు పాల్గోన్నారు.

## గుల్లకోటలో వైభవంగా సీతారామ లక్ష్మణ్ల వారి శోభా యాత్ర

**భారీగా తరలి వచ్చిన ప్రజలు**



**ఎండపల్లి, నేటిధాత్రి :**
గుల్లకోట లో వైభవంగా సీతా రామ లక్ష్మణ్ ల వారి శోభా యాత్ర అంగ రంగ వైభవంగా జరిగింది గురువారం ఉదయం సీతారామ లక్ష్మణ్ ల వారి విగ్రహాలు గ్రామ ముఖద్వారం (కమాన్) వద్ద నుండి, విగ్రహ దాతలు ముదిగంటి పద్మ వెంకట రమణా రెడ్డి దంపతులకు ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు ఘన స్వాగతం పలికి,అశేష భక్త జనం తరలి రాగా,మంగళ



హారతులతో డప్పు చప్పులతో,సంగీత వాయిద్యాల తో ( డిజె సౌండ్స్) తో స్వామివారిని ఊరేగింపుగా,ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు తీసుకురావడం జరిగింది, అలాగే శుక్ర వారం,శనివారం 12,13వ తేదీన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు 16,17వ తేదీన సీతారాముల వారి కల్యాణం అంగ రంగ వైభవంగా భద్రాచలం లోని సీతా రాములని మైమరిచే విధంగా జరపబడును అని , మన గ్రామంలో ఈ సంవత్సరం నుండి నూతనంగా సీతా రాముల కళ్యాణం జరుపుకోవడం చాల ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ,ఇట్టి కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు అని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు అనంతరం విగ్రహాల దాతలకు ఘనంగా శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మెన్ సాన మారుతి,కమిటీ సభ్యులు తాజా మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి గౌడ్,ఎంపీటీసీ సభ్యులు గొల్ల పెల్లి శ్రీజ మల్లేశం,మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ ఉప సర్పంచ్ బిసగోని శ్రీనివాస్,హనుమాన్ భక్తులు గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే

**జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి, నేటిధాత్రి :**
అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే, అని జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.
మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను గురువారం రోజున ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆద్వర్యంలో ఘనంగ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతీరావ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మహాత్మా జ్యోతీరావ్ పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడని.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహనీయుడని,వారి సతీమణి సావిత్రిబాయి పూలే కూడా భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా,మొట్ట మొదటి



మహిళా ఉపాధ్యాయురాలుగా, నిలిచారని, భారతదేశ బాలికల కోసం పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి వారు జ్యోతి రావ్ పూలే,సావిత్రిబాయి పూలే గారని,వారిని స్పూర్తిగా తీసుకొని వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాందెని మొగిలి, రాజయ్య, పోచయ్య, పురుషోత్తం, లక్ష్మణ్, శ్రీనివాస్ ,తిరుపతి, రాజేష్, భరత్, గణేష్, ప్రశాంత్, నరేష్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 197 జయంతి వేడుకలు



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్కూర్ శ్రీధర్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక విప్లవానికి పునాదులేసిన ఉద్యమం నేత మన జ్యోతిరావు పూలే వేల ఏళ్ల బానిసత్వానికి ప్రజలకి బతుకు బాటను చూపెట్టారు జ్యోతిరావు పూలే క్షుద్ర కులాలపై ప్రజలు ఆనాడు కొనసాగుతున్న కూర కుట్రలను చేదించాడు కింది కులాలను పాత్కపోయినా మానసిక బానిసత్వాన్ని సంఖ్యలను తెలిపారు తన తెలివితేటలను ఆస్తిని సమాజ పరం చేసి భవిష్యత్ తరాలకు స్ఫూర్తి మార్గదశ అయ్యాడు మహాత్మ జ్యోతిరావు పూలే తన గురువాయాడని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పుకున్నాడు ఇంతటి మేధావునికే గురువైన జ్యోతిరావు పూలే విద్యతోనే సమాజం మారుతుందని గుర్తించారు అందుకే సంవత్సరాలు సావిత్రిబాయి పూలే చదివించారు మహిళా ఉద్యమరాలుగా నిలిపారు దేశంలోని మొదటిగా బాలికల ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేశారు జ్యోతిరావు పూలే పలు గ్రంధాలు రాశారు గులాంకిరి గంధం శూద్ర అతిశూద్ర అంటరాని జనాల్లో చైతన్యాన్ని తీసుకు వచ్చింది కుల మత ప్రత్యక్షత లేదని గూడ చారి వ్యవస్థ కలకన్నారు దానికోసమే పని చేశారు జ్యోతిరావు పూలే తొలి సామాజిక ఉద్యమకర్త విద్యావేత్త మహాత్మ జ్యోతిరావు పూలే గురించి ఎంత మాట్లాడుకున్నా తక్కువే ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు శ్రావణ్ శారద కోమల మల్లేశ్వరి రజిత రమా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకతీంగా రంజాన్ పండుగ వేడుకలు

**మలహార్ రావు, నేటిధాత్రి :**
మండలంలోని కొయ్యూరు గ్రామంలో మైనార్టీ సోదరుల కుటుంబ సభ్యులందరిని రంజాన్ పండుగ సందర్భంగా సోదర భావంతో వారికి కలిసి మీరు అందరూ ఆనందంగా ఆయురారోగ్యాలతో కుటుంబ సమేతంగా ప్రతి సంవత్సరం సంతోషంగా రంజాన్ పండుగాను సంతోషంగా జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటు ముస్లిం సోదరుల కుటుంబాలతో కలిసి పెద్దాయన కాయపాషాతో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ముస్లిం కుటుంబాల సోదరులందరికీ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం స్టేట్ ఉపాధ్యక్షులు జాతీయ బీసీ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్



విజయగిరి సమ్మయ్యనాయి, మండలం నాయి బ్రాహ్మణ సంఘం ప్రధానకార్యదర్శి బీసీ సంఘం సీనియర్ నాయకులు అడ్డురి తిరుపతినాయి, కమల్, కలిం, గౌస్, అతిక్, సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహ్మద్ బషీర్

**పలు గ్రామాల్లో రంజాన్ సందర్భంగా ప్రార్థనలు చేసినా ముస్లిం సోదరులు**

**ఎండపల్లి, నేటిధాత్రి:**
మండలంలో రంజాన్ పర్వదినం సందర్భంగా పాతగూడూర్లోని ముస్లిమ్ మత పెద్దలను, యువకులను రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రస్తుత ఎండపల్లి ఎంపిటిసి సభ్యులు మహ్మద్ బషీర్ కలసి శుభా కాంక్షలు తెలియ జేశారు ,ఈ కార్యక్రమంలో మంతెన నర్సయ్య, మంతెన లక్ష్మణ్ దేవి రవీందర్ భూసారపు అశోక్ తోడేటి భరత్ చైతన్య దొనకొండ శంకర్ కనుకుట్ల రఘు చెన్న సతయ్య తదితరులు పాల్గొన్నారు. గుల్లకోటలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరుల ప్రార్థనలు



గుల్లకోటలో రంజాన్ పండగ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు , ఈ కార్యక్రమాల్లోప్రెసిడెంట్ షేక్ ఫక్రుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ షేక్ తాజ్, నాసర్, బాబర్, అఫ్రోజ్, తాజ్ ,నసిర్, ఆశీదు, రసీద్, హాఫిజ్, రియాజ్, మౌలానా మసూద్ , షాహిద్ ,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల దాడి

➤12 మందిపై కేసులు నమోదు
➤రూ. 3,71,240, పలు డాక్యుమెంట్లు స్వాధీనం

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీ వసూలు చేస్తూ, సామాన్యులను ఇబ్బంది పెడుతున్న వ్యాపారులపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ. కిరణ్ ఖరే ఆదేశాలతో బుధవారం రాత్రి జిల్లాలోని భూపాలపల్లి, కాటారం, మహాదేవ్ పూర్ లో ఏకకాలంలో పలు అక్రమ వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారుల ఇల్లు, కార్యాలయాలపై భూపాలపల్లి, కాటారం డిఎస్పీల ఆధ్వర్యంలో 12 బృందాలతో పోలీసులు దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో 193 ప్రామిసరీ నోట్లు, 93 ఏటీఎం కార్డులు, 61 ఖాళీ చెక్కులు, 28 బ్యాంకు పాసు బుక్కులు, 109 బ్యాంకు చెక్కులు, 13 బాండ్ పేపర్లు, 11 పట్టా పాస్ బుక్కులు, రూ.3,71 240 స్వాధీనం చేసుకొని, 12 మందిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పేద ప్రజల నుండి అధిక వడ్డీ వసూలు చేసే అక్రమ వ్యాపరులపై కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదుతో పాటు తగిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారులు చేస్తున్న ఆర్థిక మోసాలను తట్టుకోలేక కొందరు బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఎస్పీ గారు పేర్కొన్నారు. అక్రమ




మార్గాల ద్వారా, అధిక వడ్డీ ద్వారా, అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ అన్నారు. బాధితులు వడ్డీ వ్యాపారుల వివరాలు పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతోపాటు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తామన్నారు. అలాగే ప్రజలు అనుమతులు లేని వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారస్తులను నమ్మవద్దని కోరారు. ఈ దాడుల్లో భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు, కాటారం డిఎస్పి జి. రామ్మోహన్ రెడ్డి, భూపాలపల్లి, కాటారం, మహదేవ్పూర్, ఇన్స్పెక్టర్లు నరేష్ కుమార్, నాగార్జున రావు, రాజేశ్వర్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవీందర్, భూపాలపల్లి కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి

**అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్**

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ జయంతికి ప్రత్యేక ఆహ్వానితులుగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బండారి విజయ్ కుమార్ మహాత్మ జ్యోతిరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అలాగే ధర్మ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బండారి కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం ఈ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని జరుపుకోవడం ఎంతో ఆనందకరంగా ఉందని ఆయన ఆశయాలను సమాజంలో ఉన్నటువంటి యువత ముందుకు తీసుకువెళ్లాలని ఆయన ఏప్రిల్ 11 ,1827 సంవత్సరంలో జన్మించినారు మహారాష్ట్ర కు చెందిన



భారతీయ సామాజిక కార్యకర్త వ్యాపారవేత్త కుల వ్యతిరేక సంఘసంస్కర్త అలాగే రచయిత అతని పని అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన మహిళల అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో సహా అనేక రంగాలకు విస్తరించింది అతను అతని భార్య సావిత్రిబాయి పూలే భారత దేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకులు పూలే మొట్టమొదటి బాలికల 1848లో తత్కాసాహెబ్ బిదే వాడలో ప్రారంభించారు అన్ని మతాల కులాల వారు భాగస్వాములు కావచ్చు అంత మహోన్నతమైన గొప్ప వ్యక్తి జయంతి ఈరోజు జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు శనిగరపు రవికుమార్, అంబేద్కర్ యువజన సంఘం మండల కోశాధికారి శనిగరపు శ్రీనివాస్, ఎల్దండి చంద్ర బోస్.

## బీసీ వెల్ఫేర్ హాస్టల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**మంచిర్యాల, నేటిధాత్రి:**
మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత, బిసి వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. 1827 ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించి అస్పృశ్యుల అణగారిన వర్గాలకు చైతన్యం తీసుకురావడానికి 1848వ సంవత్సరంలో పాఠశాలలు నిర్మించి విద్యను నేర్పించి వారిలో చైతన్యం తీసుకొచ్చి ప్రజల చేత మహాత్ముడు అని పిలిపించుకున్న గొప్ప వ్యక్తి మాత్మ జ్యోతిరావు పూలే, ఈయన బాల్యవివాహాలు, రద్దు చేయడానికి మరియు వితంతువులకు పునర్వివాహం చేసుకోవడానికి చైతన్య కలిగించి మనువాద సంస్కృతి నుండి విముక్తి కలిగించిన గొప్ప మహానుభావులు,



అదేవిధంగా కుల వివక్షకు తావు లేకుండా సమ సమాజాన్ని నిర్మాణ కోసం పౌరోహిత్యం దాని బండారం, గులాంగిరి, తృతీయ రత్న, పుస్తకాలు రచించి అణగారిన ప్రజలో చైతన్యం తీసుకురావడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు జిల్లపల్లి వెంకటేశం, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గొడిసెల దశరథం, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు మోతే పోచయ్య, ఎంఎస్పి నియోజకవర్గ నాయకులు చెంచు శంకర్ వర్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు గడ్డం సత్యం, మాదిగ ఇండస్ట్రియల్ ఛాంబర్ జిల్లా ఇన్చార్జి కుంటాల శంకర్, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక నాయకులు గుడిసెల రాజారాం, అర్నకొండ నరేష్, చిప్పకుర్తి నవీన్, లు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు**

**భద్రాచలం, నేటిధాత్రి :**
స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియార్ వహించగా మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ... సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే అని,బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని,అంటరానితనాన్ని రూపుమాపడం కోసం కృషిచేసిన సంఘసంస్కర్త అని, మహిళా విద్య అభివృద్ధికి మార్గదర్శి నిత్య స్ఫూర్తి ప్రదాత అని, సామాజిక అసమానతలు తొలగించిన కాంతిరేఖ దీన జనుల జీవితాల్లో వెలుగు రేఖ మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు.పూలే గారి సేవలు ఈ సమాజంలో చిరస్మరణయం, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు అన్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్



కటింగ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు డాక్టర్ భాను ప్రసాద్, ఈటె రాజేశ్వరరావు, భీమపాక పెదరాజు, అరికెల్ల తిరుపతిరావు, జయశంకర్ రావు, చాట్ల రవికుమార్, మామిడి పుల్లారావు, మదర్ తెరిసా ట్రస్ట్ నిర్వాహకులు కొప్పుల మురళి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఉపేందర్,ఇసంపల్లి ముత్యం, న్యాయవాది ఆవులూరు సత్యనారాయణ, న్యాయవాది పేరాల నాగరాజు, న్యాయవాద విద్యార్థి పర్నంది అనిల్, ఎమ్మార్పీఎస్ నాయకులుకొమ్మగిరి వెంకటేశ్వర్లుమాదిగ, కోట ప్రభాకర్ మాదిగ, వల్లే పోగు రాంబాబు, బేడ బుడగ జంగం నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు ,దళిత ఉద్యమ నాయకులు గద్దల బాబురావు, పూస శ్రీనివాస్,గాడిద రాఘవులు, ధర్మ సమాజ్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మోదుగ ప్రకాష్, పట్టణ అధ్యక్షులు వేల్పుల వెంకన్న, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల నాగమణి, అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, మాదిగ దండోరా జిల్లా మహిళ అధ్యక్షురాలు వెంకట నరసమ్మ, కొక్కెరపాటి , బాసిపోగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మజీదు ఏ కౌసర్లో రంజాన్ ప్రార్థనలు



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గురువారం రోజున రంజాన్ వేడుకలు స్థానిక మసీదులో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, ముస్లింలకు అతి పవిత్రమైన పండుగలలో ముఖ్యమైనది రంజాన్ పండుగ ప్రతి ముస్లిం కూడా 30 రోజులకఠినమైనటువంటి ఉపవాస దీక్షను చేసి ఈద్గాలలో మసీదు ఆవరణలోని మైదానాలలో ఎంతో భక్తి శ్రద్ధలతో నమాజ్ చేసుకొని బంధుమిత్రులకు ఇరుగుపొరుగు వారికి స్వీట్స్ సేమియాపాయసం పంచి ఎంతో ఆనందంగా జరుపుకుంటారు, ముఖ్యంగా ఎవరైతే సమాజంలో బీదవారుగా ఉంటారో వారికి జకాత్ మరియు ఫిత్రా చెల్లించి వారు ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరుకుంటారు ,ఇదేవిధంగా మండల కేంద్రంలోని మజీద్ ఎ కౌసర్ ఆవరణలోనీ ఈద్గాలో ఎంతో భక్తిశ్రద్ధలతో నమాజ్ చేసుకొని పండుగ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలియజేసుకున్నారు, ఈ సందర్భంగా మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ పాల్గొని మాట్లాడుతూ రంజాన్ పండుగ గంగ జమున తహసీబ్ కే జైసా హిందూ ముస్లింలు కలిసిమెలిసి అన్నదమ్ముల వలె కలిసి సమాజంలో ఉండే పండుగ శఅని తెలియ జెసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సమావేశంలో మజీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ అజ్మత్ మియా హైదర్ పాషా వైస్ ప్రెసిడెంట్ షఫీ జాయింట్ సెక్రెటరీ అక్బర్ ట్రెజరర్ షేక్ హుస్సేన్ సభ్యులు మహమ్మద్ యూసుఫ్ ఆటో అంకుస్ జలీల్ మునీర్ చికెన్ అంకుస్ పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో స్థానిక బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ అబుబాకర్ మరియు మహమ్మద్ శంషుద్దీన్ ఇంట్లో ఈరోజు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వారి గృహంలో వారి కుటుంబ సభ్యులందరికి గ్రామంలోని మైనార్టీ ప్రజలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి వేడుకల్లో సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి సీనియర్ నాయకులు పడాల రాజు ఎంపిటిసి గుగ్గిళ్ల లావణ్య అంజనేయులు జగ్గుల మండల అధ్యక్షులు రామా గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండి మహేష్ రాజేశ్వరరావు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు



**తంగళ్ళపల్లి నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఈరోజు జరిగిన రంజాన్ పండుగ సందర్భంగా మదీనా మసీదులో రంజాన్ పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి రంజాన్ పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు ఇట్టి కార్యక్రమంలో మదీనా మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ హమీద్ మౌలానా అక్రమ్ రాజా కమిటీ సభ్యులు గౌస్ ఉద్దీన్ హైదర్ జానీ సలీం ఖాసిం హిమాం మహమ్మద్ బాబా అల్లా భాగస్ జహీర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బీజేపీ అధ్యక్షుడు బచ్చురాము రంజాన్ శుభాకాంక్షలు



**వనపర్తి నేటిధాత్రి :**
ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రామ్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనార్టీల సంక్షేమనికి బడ్జెట్ కేటాయింపులను సబ్కా సాత్ సబ్కా వికాస్ క్రింద నరేంద్ర మోడీ మైనారిటీలకు దేశంలో పెద్ద పీటవేశ రని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకటరెడ్డి బిజెపి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి వనపర్తి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ వనపర్తి పట్టణ బిజెపి రాజు ఎద్దుల పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో మగ శిశువు మృత దేహం లభ్యం

**డెస్క్, నేటిధాత్రి :**
ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి రామంతాపూర్ డివిజన్ నేహ్రూనగర్ ప్రిన్స్టన్ కాలేజ్ రోడ్డులో గురువారం ఉదయం 2-3 రోజుల క్రితం జన్మించిన మగ శిశువు మృతదేహం లభ్యమైదని ఎస్ఐ రమేష్ తెలిపారు. మృత దేహాన్ని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. ఎవరో ఉద్దేశ పూర్వకంగానే ఇలా చేసుంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**భద్రాచలం, నేటిధాత్రి :**
ఉపవాస దినాల అనంతరం బుధవారం నాడు నెలవంక కనిపించగా గురువారం ముస్లిం కుటుంబాలు రంజాన్ వేడుకలను అట్టహాసంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని ఏఎంసీ కాలనీలో ఉన్నటువంటి ఈద్గాలో వేలాదిమంది ముస్లింలు రంజాన్ ప్రార్థన నిర్వహించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పట్టణంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలపగా స్నేహితులకు ఆత్మీయులకు సేమియాలు పంచి వేడుకలు నిర్వహించారు. ఏం శిఖాలు ఈద్గా వద్దని నిర్వహించిన రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న షేక్ షఫీ అబ్దుల్లా మునాఫ్ అజీమ్ లు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే రంజాన్ పండుగను భారతదేశంలోనే కాక ప్రపంచ లోని అన్ని దేశాలలో ముస్లింలు సుఖ సంతోషాలతో నిర్వహించుకుంటున్నారని అన్నారు. రంజాన్ ఉపవాస నెల సందర్భంగా ఇఫ్తార్ విందులు ఇచ్చిన రాజకీయ ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రంజాన్ తోఫా పేరుతో పేద ముస్లింలకు అండగా నిలిచిన ప్రముఖులకు వివిధ పార్టీల నాయకులకు ఈ సందర్భంగా వారు అభినందనలు తెలియజేశారు ఈ వేడుకలలో సలీం అక్బర్ ఆలీ పాషా మస్తా తదితర ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలను పర్యవేక్షించిన ఎంపీడీవో



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో గురువారం రోజున మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను, బోర్ వెల్స్ పనులను ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ పర్యవేక్షించారు. వేసవికాలంలో గ్రామంలో ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియచేశారు. అలాగే మరమ్మత్తులు అవసరమైన బోర్ వెల్స్ పనులను సత్వరమే పూర్తిచేసి గ్రామస్తులకు వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

**టేకుమట్ల గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ పనులు పూర్తి...**

టేకుమట్ల గ్రామంలోని మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ జరుగుతుందన్న విషయం ఎంపీడీవో దృష్టికి రావడంతో గురువారం రోజున టేకుమట్ల గ్రామాన్ని సందర్శించి పైప్ లైన్ లీకేజీ పనులను దగ్గరుండి పూర్తి చేపించడం జరిగింది.

**ఇందారం శివాలయంలో బోర్ వెల్ మోటర్ మరమ్మత్తులు చేపిస్తాము..**

ఇందారం గ్రామంలోని శివాలయం ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి బోర్ వెల్ మోటారు సరిగా పనిచేయకపోవడంతో నీటి కొరత ఏర్పడి భక్తులు ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకున్న ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ గురువారం రోజున శివాలయాన్ని సందర్శించి వీలైనంత తొందరగా మోటర్ పనులు పూర్తి చేసి భక్తులకు నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అలాగే మోటార్ పనులు పూర్తయ్యే వరకు మిషన్ భగీరథ వాటర్ వచ్చేలా చూడాలని పంచాయతీ సెక్రెటరీకి తెలియజేశారు.
ఈ పర్యటన కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంటరీ జనగామ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశన్ని జయప్రదం చేయండి

**మద్దూరు, నేటిధాత్రి :**
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపును, కాంక్షిస్తూ నిర్వహించే విస్తృతస్థాయి సమావేశ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో జరిగే సభను జయప్రదం చేయాలని, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపునకై, ప్రతి ఒక్కరు కృషి చేసే విధంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న అరు గ్యారంటీలను ప్రజల్లోకి, విస్తృతంగా తీసుకెళ్లాలని విభిన్న సామాజిక వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. దేశంలో సెక్యులరిజం కాపాడుకోవడం, మతసామరస్యం లౌకిక విలువల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ



కోసం కదలాలని దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నిలబడాలంటే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. అత్యధిక స్థానాలు గెలుపొంది, రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేయుటకై నిరంతరం కృషిని కొనసాగించాలని, తెలుపుతూ సమావేశంను జయప్రదం చేయాలని కోరారు.
ఈ సమావేశంలో జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మద్దూరు మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు మేక మల్లేశం, దూల్మిట్ట పార్టీ అధ్యక్షులు కోల సాయిలు నాయకులు ఉట్ల శ్రీధర్ రెడ్డి బందారం శ్రీనివాస్, గద్దల మహేందర్, చొప్పరి మల్లేశం ఎర్ర భచ్చల శ్రీనివాస్ మస్త్యాల మనోహర్ పల్యా శ్రీనివాస్, చెన్నోజు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయండి



**భద్రాచలం, నేటిధాత్రి :**
దుమ్ముగూడెం గురువారం లక్ష్మీనగరం బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో జరిగిన సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ మహాబూబాబాద్ %దీ=నా% పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా నేడు అనగా 12-4-2024న శుక్రవారం దుమ్ముగూడెం, భద్రాచలం చర్ల మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం గంగోలు కాళికా దేవి గుడి దగ్గర %ఎఎ=%ఫంక్షన్ హాల్ లో రేపు ఉదయం 10 గంటలకు జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు మరియు మహబూబాబాద్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత ,పాల్గొననున్నారు కావున ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అందరూ తప్పకుండా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారులిఈ కార్యక్రమంలో %వీరా% రేసు లక్ష్మీ %దీ=నా% పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు పార్టీ అధికారప్రతినిధి %వీణ%జానిపాషా,పార్టీ ప్రచారకమిటి అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు.పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామరావు.యూత్ కమిటి అధ్యక్షులు అల్లాడి వెంకట్. పార్టీ గిరిజనసంగం నాయకులు పోడియం సుబ్బారావు.పార్టీ నాయకులు కొండపల్లి నరేంద్ర.ఆకుల అనిల్,నోముల రామిరెడ్డి.పిలక నాగేంద్రరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి, సమైక్యత కోసం బీజేపీకి ఓటు వేయాలి

- హ్యాట్రిక్ ప్రధానిగా నరేంద్ర మోడీ నిలుస్తారు
- బీజేపీ పాలనలో దేశం దిగుమతుల నుంచి ఎగుమతుల స్థాయికి ఎదిగింది
- మోడీ వచ్చాక దేశంలో మతకలహాలు, కర్ఫ్యూలు కనుమరుగు
- వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్



**హసన్ పర్తి/ నేటిధాత్రి :**ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు దూసుకెళుతోందని, భారతదేశం మూడ వ ఆర్థిక దేశంగా నిలబడాలి అంటే.. బిజెపికి ఓటు వేసి మీ మద్దతు(ప్రజలు) ఇవ్వాలని వరంగల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. గురు వారం హంటర్ రోడ్ లోని వేద బాంకె ట్ హాల్‌లో మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, పార్లమెంటు ప్రభారి మురళీధర్ గౌడ్ ,మాజీ ఎమ్మె ల్యే మార్తినేని ధర్మారావు, మహబూబా బాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ వరం గల్ తూర్పు నియోజకవర్గ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, గంట రవి కుమార్, మాజీ ఎంపి చాడ సురేష్ రెడ్డిలతో కలిసి మీడియా సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి గెలిచి హ్యాట్రిక్ ప్రధానిగా నిలువబోతున్నారని, అందుకు దేశ ప్రజానీకం మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని అన్నారు. మోడీ వచ్చాక మత కలహా లు, కర్ఫ్యూలు కనుమరుగయ్యాయని, కాంగ్రెస్ హయాంలో దేశానికి అన్ని దిగుమతి చేసుకునే స్థాయి నుంచి, నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక భారతదేశం ఎగుమతులు చేసే స్థాయికి దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ కీర్తిని చాటిన నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరోసారి బలపరిచేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో అవినీతి పెరిగిపోయిందని, నేడు అవినీతి రహిత పాలనను అందిస్తూ ఆదర్శ ప్రధానిగా మన ప్రధాని నరేంద్ర మోడీ నిలవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేసి, ఆ రాష్ట్రానికి స్వేచ్ఛావాయువులు తీసుకువచ్చిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థులు దొరకక ఇతర పార్టీల నాయకుల వేటలో ఉన్నారని, మేము ఇప్పటికే మండల స్థాయి వరకు ప్రచారం చేసుకుంటూ ముందుకు పోతున్నామని, ప్రజల మద్దతు కూడగట్టడంలో బిజెపి ముందు వరుసలో ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ అని, అటువంటి కుటుంబ పాలన పార్టీలను ప్రజలు చరమగీతం పడతాయన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించి మూడవ సారి ప్రధానిగా నరేంద్ర మోడీ అవతారని అందుకు ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా నేడు(శుక్రవారం) మడికొండ సత్య సాయి కన్వెన్షన్ లో జరగబోయే పార్లమెంట్ నియోజకవర్గ బూత్ అధ్యక్షులు విజయ సంకల్ప సమ్మేళనంలో పార్లమెంట్ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ వినోద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలోని పూనే నగరం లో 1827 ఏప్రిల్ 11 న మహాత్మ జ్యోతి బా పూలే జన్మించారు.ఒకసారి తన స్నేహితుని పెళ్లిలో తనకు జరిగిన అవమానానికి బాధపడ్డ పూలే తన తండ్రి ద్వారా అవమానానికి కారణం కులం అని తెలుసుకోవడం జరిగింది.కుల వ్యవస్థ వలననే నిమ్న వర్గాలు చదువుకు దూరం అయ్యారని,చదువుకు దూరం కావడం వలననే ఇన్ని కష్టాలు అనుభవిస్తున్నారని భావించి వారికి చదువు నేర్పడం వలననే కుల సమస్య కొంత రూపు మాపొచ్చు అని భావించారు 1848లో నిమ్న వర్గాలకు మొట్ట మొదటి స్కూల్ ను స్థాపించి స్వయంగా వారి భార్యనే అందులో ఉపాధ్యాయురాలు ని చేశారు.1852 వరకు పూలే గారు పూనే చుట్టూ పక్కల 15బడులను తెరిచారంటే



ఆయన విద్య కోసం పడిన తపన ఎంతనో మనకు అర్థం అవుతుంది. అంతే కాకుండా అతిచిన్న వయసులో భర్త చనిపోయిన అగ్రవర్ణ మహిళలకు పునర్వివాహాలు జరిపించారు .వారికి పుట్టిన పిల్లలను తనకు అప్పజెప్పాలని కోరారు.సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి ఆదర్శ వివాహాలు జరిపించారు.సతీ సహగమనం ను పూర్తిగా వ్యతిరేకించి ఆ దురాచారాల కు వ్యతిరేఖంగా పోరాటం చేశారు.
ఈ పోరాటాన్ని అర్థం చేసుకున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిభ పూలే ను గురువు గా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోల శ్యామ్ ,కార్యదర్శి బుర్రి శివరాజ్,కోశాధికారి రామిళ్ల రవి,సలహాదారు ముద్దమల్ల భార్గవ్,జిల్లా నాయకులు కోడెపాక శంకర్, కృష్ణస్వామి, లక్పతి నాయక్, సన్నీ ముదిరాజ్ ,మాజీ జడ్పిటిసి జోగుల సమ్మయ్య,ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్,బీసీ సంఘాల నాయకులు గట్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శంగా నిలుస్తున్న కాంగ్రెస్ యువనేత గోదారి విజయ్

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం నర్వ గ్రామం లోని 7 వార్డు లో గల బోరు మోటర్ చెడిపోయి నీటి కొరతతో ప్రజలు 15 రోజులుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు కాంగ్రెస్ యువ నేత గోదారి విజయ్ దృష్టికి తీసుకెళ్లడంతో మంచి



మనస్సు తో వెంటనే స్పందించి గురువారం రోజున తన సొంత ఖర్చుతో బోర్ కు సంబంధించిన మోటర్ కొనుగోలు చేసి తను దగ్గరుండి మోటర్ బిగించి ఇవ్వడం జరిగింది. ఇతర ఇంకా ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే ముందుండి సమస్యను పరిష్కరిస్తానని గ్రామస్తులకు మాటిచ్చారు. విజయ్ చేసిన సహాయానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హసన్ పర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల బూత్ స్థాయి విస్తృత స్థాయి సమావేశం

### ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్

**హసన్ పర్తి / నేటిధాత్రి :**
వరంగల్ పార్లమెంట్ విజయానికి సిద్ధమయ్యేందుకు ఎర్రగట్టు గుట్ట ఎమ్మెస్సార్ గార్డెన్స్ లో జరిగిన గ్రేటర్ వరంగల్ 1,2,55,56,65,66 మరియు హసన్ పర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల బూత్ స్థాయి విస్తృత స్థాయి సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని, పదికి పైగా సీట్లు గెలుచుకొని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తామని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ గారి అభివృద్ధి చూపించాల్సి వస్తే కాంగ్రెస్ పాలకులు చెబుతున్నట్టు గుజరాత్ ఉత్తరప్రదేశ్ కాదు. వరంగల్ రైల్వే స్టేషన్, కాజీపేట ముఖ్య నగరాలకు ఫోర్ వే లైన్ రోడ్లు, వేయి స్తంభాల గుడి పునర్నిర్మాణం, కాజీపేట టు విజయవాడ ఫోర్ వే రైల్వే లైన్, 2014 నాటికి తెలంగాణలో 2511 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉంటే మోడీ గారు వచ్చిన తర్వాత 9 ఏళ్ల కాలంలో 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులను అందుబాటులోకి తీసుకొచ్చారు. 2269 కిలోమీటర్ల జాతీయ రహదారులు వివిధ దశల్లో ఉన్నాయనీ అన్నారు, కరీంనగర్ నుండి వరంగల్ కు, వరంగల్ నుండి యాదాద్రి కి ఫోర్ లైన్ జాతీయ రహదారి విస్తరణ, స్మార్ట్ సిటీస్ మిషన్ ద్వారా వరంగల్ పట్టణంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం 250 కోట్లు, హెరిటేజ్ సిటీ కింద వరంగల్ కు 32 కోట్లు నరేంద్ర మోడీ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. వరంగల్ లోని కాకతీయ కళా సంపదకు యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన ఘనత



కూడా మోడీ గారిది అని కొనియడగారు. కాజిపేట్ టు విజయవాడ మూడో లైన్, ఆదర్శ రైల్వే స్టేషన్లో కింద వరంగల్ కాజీపేట జంక్షన్ అభివృద్ధి. 521 కోట్లతో కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు, తద్వారా ఎంతోమందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా వరంగల్‌కు 7096 ఇల్లు మంజూరయ్యాయని గత పాలకులు లబ్ధిదారులకు ఇల్లు కేటాయించడంలో జాప్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో కిరోసిన్తో దీపాలు పెట్టుకునే దుస్థితి నుండి, ప్రధానమంత్రి సౌభాగ్య యోజన పథకం ద్వారా తెలంగాణలో ఐదు లక్షల 15 వేలకు పైగా కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానిది. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన, చేస్తున్న కూడా అవన్నీ కాంగ్రెస్ నాయకులకు కనపడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ గారికి జరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ పాలకులు తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేస్తూన్నారని అన్నారు. అవన్నీ కూడా ప్రజలు గమనిస్తూ ఉన్నారని తెలిపారు ఏది ఏమైనా ప్రధాని నరేంద్ర మోడీ గారికి తమ ఓటమి ప్రజలు కంకణం కట్టుకొని ఉన్నారని, ఈసారి 400 సీట్లకు పైగా మోడీ గారికి ప్రజలు కానుకగా ఇవ్వన్నారని అన్నారు అనంతరం హసన్ పర్తి మండలం అర్వపల్లి గ్రామం నుండి వివిధ పార్టీల నుండి అరూరి రమేష్ గారి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరగా వీరికి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి మురళీ గౌడ్,జిల్లా



అధ్యక్షురాలు రావు పద్మ,మాజి శాసనసభ్యులు ధర్మరావు,పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి, అసెంబ్లీ కన్వీనర్ కేశవ రెడ్డి,జెడ్పీటీసీ సునీత,పాక్స్ చైర్మన్ రమేష్ గౌడ్,మాజి జెడ్పీటీసీ సుభాష్,మార్కెట్ డైరక్టర్ రాజేశ్వర రావు,డివిజన్ అధ్యక్షులు,బూత్ అధ్యక్షులు,నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చల్లని కబురు చెప్పిన వాతావరణ శాఖ ముందుగానే రుతుపవనాలు..!

**దేస్క్, నేటిధాత్రి:** భారత వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. రాబోయే వానాకాలం సీజన్‌లో వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని వెల్లడించింది. ఎల్‌నినో పరిస్థితులు పూర్తిగా తొలగిపోయి.. లా నినా పరిస్థితులు కనిపిస్తున్నాయని.. హిందూ మహాసముద్ర ద్విధ్రువ పరిస్థితులతోపాటు లానినా పరిస్థితులు ఏకకాలంలో యాక్టివ్ మారుతుండడంతో రుతుపవనాలు ముందుగానే వచ్చే అవకాశాలున్నాయని అంచనా వేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ఇప్పటికే పలుచోట్ల కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాల్లో మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో రాబోయే వర్షాకాలం సీజన్‌లోనైనా వర్షాలు కురుస్తాయనే ఆశలున్నాయి. రుతుపవనాల అల్పపీడనాలు పశ్చిమ, వాయవ్య భారతదేశం, ఉత్తర అరేబియా సముద్రంవైపు విస్తరించి స్థిరమైన పంథాను అనుసరిస్తాయని ఐఎండీ భావిస్తున్నది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో వర్షపాతం పెరుగుతుందని.. సాధారణ వర్షపాతానికి మించి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నది.



### లా నినా.. ఎల్ నినో అంటే..?

అయితే, లా నినాతో పసిఫిక్ మహాసముద్రంపై భూమధ్యరేఖ వెంట వీచే గాలులు.. అంటే తూర్పున దక్షిణ అమెరికా నుంచి పశ్చిమాన ఆసియా వైపు వీచే గాలులు సాధారణం కంటే బలంగా ఉంటాయి. ఈ గాలులు దక్షిణ అమెరికా నుంచి ఆసియా వైపుకు వెచ్చటి నీటిని తీసుకొస్తాయి. దాంతో సముద్రమట్టాలు పెరుగుతాయి. అమెరికా వైపు చల్లటి నీరు ఉపరితలంపైకి వస్తుంది. ఎల్ నినో దశలో పూర్తిగా దీనికి వ్యతిరేకంగా జరుగుతుంది. వెచ్చటి నీరు అమెరికా వైపుకు చేరుతుంది. ఆసియా వైపు చల్లటి నీరు సముద్ర ఉపరితలం మీదకు వస్తుంది. ఎల్ నినో.. లా నినో దశలు ఒకేలా ఉండవు. వాటిలో కొన్ని కామన్‌గా ఉంటాయి. ఎల్ నినో దశలో వెచ్చటి నీరు మరింతగా వ్యాపిస్తుంది. ఉపరితలానికి దగ్గరగా ఉంటుంది. ఇది వాతావరణంలోకి మరింత వేడిని విడుదల చేస్తుంది. దాంతో తేమ, వెచ్చని గాలులు పెరుగుతాయి. ఎల్ నినో సమయంలో సముద్రంలో వెచ్చటి నీరు తూర్పు వైపుకూ, దక్షిణం వైపుకూ ప్రవహిస్తుంది. దక్షిణ అమెరికా, గల్ఫ్ ఆఫ్ మెక్సికో ప్రాంతాలలో వర్షాలు పడతాయి. ఉత్తర అమెరికా, కెనడా ప్రాంతాలు పొడిగానే ఉంటాయి. ఆసియా, ఆస్ట్రేలియా, మధ్య, దక్షిణ ఆఫ్రికాలలో వర్షాలు లేక.. కరువు పరిస్థితులు ఏర్పడుతాయి. లా నినా ఉన్నప్పుడు దీని విరుద్ధంగా జరుగుతుంది. దక్షిణ అమెరికా, కెనడా, ఆసియాలలో భారీ వర్షాలు పడే అవకాశాలుంటాయి.

# దేశవ్యాప్తంగా రంజాన్ ప్రార్థనలు



**దేస్క్, నేటిధాత్రి:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఢిల్లీ, హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో ఉదయం నుంచే రంజాన్ సందడి మొదలైంది. ముస్లిం సోదరులు ఉదయం నుంచి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసుకున్నారు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింల ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా స్థానిక పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.


# చెట్టును ఢీ కొట్టి బోల్తాపడిన పాఠశాల బస్సు ఆరుగురు విద్యార్థులు మృతి

**దేస్క్, నేటిధాత్రి:**




హర్యానా రాష్ట్రంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పాఠశాల బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. ఇవాళ ఈద్-ఉన్-ఫితర్ సెలవు ఉన్నప్పటికీ స్థానికంగా ఉన్న జీఎల్ పబ్లిక్ స్కూల్ ను అధికారులు తెరిచారు. దీంతో పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థులను ఎక్కించుకుని వస్తోంది. ఈ క్రమంలో నార్నౌల్ సమీపంలోని ఉన్హాని గ్రామ సమీపంలో బోల్తాపడింది. అనంతరం పల్టీలు కొట్టడంతో బస్సులోని ఆరుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. సుమారు పది పందికిపైగా విద్యార్థులు తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 40 మందిదాకా చిన్నారులు ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన చిన్నారులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ మద్యం మత్తులో బస్సు నడిపి చెట్టుకు ఢీ కొట్టినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఒకరు తెలిపారు. ఆరేళ్ల క్రితం 2018లోనే బస్సు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ గడువు ముగిసినట్లు అధికారిక పత్రాల ద్వారా తెలిసిందని వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# విశాఖలో తుపాకితో కాల్చుకుని ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ ఆత్మహత్య



**అమరావతి, నేటిధాత్రి:**
విశాఖపట్నంలో ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ ఒకరు తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ద్వారక పీఎస్ పరిధిలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న శంకర్రావు గురువారం ఉదయం 5 గంటలకు విధులకు హాజరయ్యాడు. వెంటనే తన వెంట ఉన్న ఎస్ఎల్ఆర్ తుపాకితో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. శంకర్‌రావు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.


# కాశీ విశ్వనాథుడి ఆలయంలో పోలీసులకు సంప్రదాయ యూనిఫాం



**దేస్క్, నేటిధాత్రి:**
వారణాసిలోని ప్రఖ్యాత కాశీ విశ్వనాథుడి ఆలయం అధికారులు తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆలయంలో విధులు నిర్వహించే పోలీసులు ఖాకీ యూనిఫాం ధరించే విధానానికి స్వస్తి పలికారు. ఇకపై ఖాకీ యూనిఫాంకు బదులు సంప్రదాయ దుస్తులు ధరించేలా నిర్ణయించారు. భక్తులకు మరింత అనువైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు పోలీసులు ఇకపై ఖాకీ దుస్తులకు బదులు సంప్రదాయ ధోతీ, కుర్తాల్లో కనిపించనున్నారు. ఖాకీ యూనిఫామ్‌తో కలిగే ప్రతికూల అభిప్రాయలను తొలగించేందుకు ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా పురుషులు ధోతీ, షాల్, మహిళా పోలీసులు సల్వార్ కుర్తాలను యూనిఫాంగా ధరించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా, ఆలయంలో విధులు నిర్వర్తించే సమయంలో భక్తులతో స్నేహపూర్వకంగా ఎలా మెలగాలనే విషయంపై పోలీసులకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. 'నో టచ్' విధానం కాశీ విశ్వనాథుడి ఆలయ రినోవేషన్ తర్వాత భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. అదే సమంయలో పోలీసులపై ఫిర్యాదులూ పెరిగాయి. ఆలయ ప్రాంగణంలో భక్తులను బలవంతంగా పక్కకు నెడుతున్నారని అనేక మంది భక్తులు ఆలయ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు పలు కీలక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే భక్తులకు అసౌకర్యం కలిగించకుండా రద్దీని నియంత్రించేందుకు అధికారులు 'నో టచ్' విధానాన్ని (%చీశీ ఀశీబఛష్ట్ర ూశీశ్రీఱఛఎ%) అవలంబిస్తున్నారు. భక్తులను నేరుగా తాకకుండా తాళ్లతో క్యూలైన్లను నియంత్రిస్తారు. ఎట్టి పరిస్థితుల్లో భక్తులను చేతులతో తోస్తూ నియంత్రించేందుకు ప్రయత్నించరు.

# ఆర్టీఐ ప్రకారం ఆ బాండ్ల వివరాలు వెల్లడించేందుకు నిరాకరించిన ఎస్బీఐ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**




ఎన్నికల సంఘానికి సమర్పించిన ఎలక్టోరల్ బాండ్ల అంశాలను ఆర్టీఐ చట్టం ప్రకారం వెల్లడించబోమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేర్కొన్నది. వ్యక్తిగత సమాచారం విశ్వసనీయమైదని ఎస్బీఐ తెలిపింది. ఎలక్టోరల్ బాండ్ల వివరాలు ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఉన్నా వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించలేమన్నది. సుప్రీం ఆదేశాలతో ఈసీకి సమర్పించిన వివరాలకు చెందిన డిజిటల్ డేటాను ఇవ్వాలని ఆర్టీఐ కార్యకర్త లోకేశ్ బత్రా దారఖాస్తు చేసుకున్నాడు. అయితే ఆ అభ్యర్థనను బ్యాంక్ తిరస్కరించింది. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్8(1)(ఈ), సెక్షన్ 8(1)(జే) ప్రకారం విశ్వసనీయ, వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయబోమని బ్యాంకు తెలిపింది. ఎలక్టోరల్ బాండ్లు కొన్నవారి, రాజకీయ పార్టీల సమాచారాన్ని వెల్లడించడం ఆ చట్టాల ప్రకారం నేరం అవుతుందని ఎస్బీఐ పేర్కొన్నది. సుప్రీంకోర్టులో తమ కేసును వాదించేందుకు సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేకు ఎంత ఫీజులు చెల్లించారో చెప్పాలని కూడా బత్రా కోరారు. ఈసీ వెబ్‌సైట్‌లో ఉన్న సమాచారాన్ని షేర్ చేసేందుకు ఎస్బీఐ ఇవ్వకపోవడం దారుణమని బత్రా తెలిపారు.


# థ్రిల్ కోసం డ్రగ్స్ ఓవర్ డోస్‌తో యువతి మృతి



**లక్నో, నేటిధాత్రి:**
లక్నో: ఒక వ్యక్తి థ్రిల్ కోసం తన స్నేహితురాలికి డ్రగ్స్ ఇంజెక్ట్ చేశాడు. అయితే డ్రగ్స్ ఓవర్ డోస్ వల్ల ఆ యువతి మరణించింది. దీంతో ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఈ సంఘటన జరిగింది. మహానగర్ ప్రాంతానికి చెందిన 18 ఏళ్ల యువతి బెంగళూరులో జాబ్ చేస్తున్నది. ఈ నెల 3న లక్నోకు తిరిగి వచ్చింది. ఏప్రిల్ 7న రైలులో బెంగళూరుకు వెళ్లాల్సి ఉంది. అయితే ప్రయాణం కోసం ఇంటి నుంచి బయటకు వచ్చిన ఆమె తన స్నేహితుడైన 28 ఏళ్ల వివేక్‌కు ఫోన్ చేసింది. కాగా, థ్రిల్స్ కోసం డ్రగ్స్ తీసుకోవాలని వారిద్దరూ భావించారు. దీంతో తివారిగంజ్‌లోని స్నేహితుడి ఖాళీ ఫ్లాట్‌కు ఆమెను తీసుకెళ్లాడు. వివేక్ తొలుత డ్రగ్స్ ఇంజెక్ట్ చేసుకున్నాడు. తర్వాత ఆమెకు కూడా డ్రగ్స్ ఇంజెక్ట్ చేశాడు. అయితే మోతాదుకు మించి డ్రగ్స్ తీసుకోవడంతో ఆ యువతి అస్వస్థతకు గురైంది. దీంతో అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆసుపత్రికి తీసుకెళ్లాడు. పరీక్షించిన డాక్టర్లు ఆమె మరణించినట్లు చెప్పారు. యువతి పరిస్థితి గురించి ఆమె తల్లికి సమాచారం ఇచ్చిన వివేక్ భయంతో ఆసుపత్రి నుంచి పారిపోయాడు. మరోవైపు కుమార్తె మృతిపై ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమెను చంపేందుకు వివేక్ ఎక్కువ డ్రగ్స్ ఇచ్చాడని ఆరోపించింది. గతంలో వివేక్‌కు చెందిన బిల్డింగ్‌లోని ఇంట్లో తాము అద్దెకు ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడినట్లు పోలీసులకు చెప్పింది. వివేక్ కోసం వెతికిన పోలీసులు చివరకు అతడ్ని అరెస్ట్ చేశారు. ప్రశ్నించిన తర్వాత పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హమాస్‌తో యుద్ధంతో కార్మికుల కొరత ఇజ్రాయెల్‌కు వెళ్లనున్న 6 వేల మంది భారత శ్రామికులు


**దేస్క్, నేటిధాత్రి:**



ఆరునెలలుగా కొనసాగుతోంది. ఈ యుద్ధంలో ఇరువైపులా భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. యుద్ధం కారణంగా గాజా స్ట్రిప్ అతలాకుతలమవుతోంది. అనేక మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఉండేందుకు ఇల్లు, తినేందుకు ఆహారం, తాగేందుకు నీరు లేక అల్లాడిపోతున్నారు. ఇక హమాస్‌తో ఘర్షణల వల్ల ఇజ్రాయెల్ నిర్మాణ రంగం కుదేలైంది. ప్రస్తుతం ఈ రంగంలో కార్మికుల కొరత తీవ్రమైంది యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇజ్రాయెల్‌లో అనేక ప్రాజెక్టులు నిలిచిపోయాయి. ఇప్పటి వరకూ పాలస్తీనా ఆధీనంలోని వెస్ట్ బ్యాంక్ నుంచి 80 వేల మంది, గాజాకు చెందిన 17 వేల మంది అక్కడ పనిచేస్తుండేవారు. కానీ , తాజా ఘర్షణల నేపథ్యంలో వారికి పని అనుమతిని ఇజ్రాయెల్ రద్దు చేసింది. దీంతో కార్మికుల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే వారి స్థానాల్లో ఇజ్రాయెల్ విదేశాల నుంచి కార్మికులను ఆహ్వానిస్తోంది. ఇందులో భాగంగా భారత్ నుంచి 6,000 మంది శ్రామికులు అక్కడికి వెళ్లనున్నారు (%×అఎఖుఅ జశీఅర్‌తీబచ్‌ఱశీఅ ఔశీతీనవతీం%). ఏప్రిల్, మే నెలల్లో ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేసి వీరందరినీ తరలించనున్నారు. ప్రయాణ ఖర్చుల్లో రాయితీ ఇవ్వాలని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం, ఆర్థిక శాఖ, నిర్మాణ శాఖ సంయుక్తంగా నిర్ణయించాయి. ఈ మేరకు బుధవారం రాత్రి ఇజ్రాయెల్ ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడింది.


# దక్షిణ కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ఉగ్రవాది హతం

**దేస్క్, నేటిధాత్రి:**



దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లా ఫసిపోరాలో గురువారం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. పోలీసులు, సీఆర్పీఎఫ్, ఆర్మీ సంయుక్త బృందం ఓ ఉగ్రవాదిని హతమార్చింది. స్థానికంగా ఉగ్రవాది దాక్కున్నారనే సమాచారం భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలోనే బలగాలను చూసిన ఉగ్రవాది కాల్పులు ప్రారంభించారు. ప్రతిగా భద్రతా బలగాలు సైతం కాల్పులు జరుపడంతో ఉగ్రవాది ప్రాణాలు కోల్పోయాడు. అతని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సదరు ఉగ్రవాది గుర్తింపు తెలియరాలేదని.. వివరాలు ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు. సంఘటనా స్థలం నుంచి ఆయుధాలతో పాటు మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో పోలీసులు, భద్రతా బలగాలు అద్భుతమైన విజయాన్ని సాధించాయి. ఉగ్రవాదుల మాడ్యూల్స్‌ను భద్రతా బలగాలు ఛేదించాయి. తీవ్రవాదులకు సహకారం అందిస్తున్న ముగ్గురిని ఆయుధాలతో సహా అదుపులోకి తీసుకున్నారు. సదరు వ్యక్తులు లష్కరే తోయిబాకు చెందిన తీవ్రవాదులకు సహకారం అందిస్తున్నట్లుగా తేలింది.

# ఫ్రాడ్ కేసులో వియత్నాం ప్రాపర్టీ టైకూన్‌కు మరణశిక్ష



**హనోయి, నేటిదాత్రి:**
వియత్నాం ప్రాపర్టీ టైకూన్, బిలియనీర్ త్రువాంగ్ మిలాన్‌కు మరణశిక్ష విధించారు. మల్టీ బిలియన్ డాలర్ ఫ్రాడ్ కేసులో ఆమెకు ఈ శిక్షను ఖరారు చేశారు. ఆ దేశంలోని ప్రఖ్యాత డెవలపర్ వాన్ తిన్ ఫట్ కంపెనీకి త్రువాంగ్ చీఫ్‌గా ఉన్నారు. గత దశాబ్ద కాలం నుంచి సైగాన్ కమర్షియల్ బ్యాంక్(ఎస్‌సీబీ) నుంచి ఆమె పెద్ద మొత్తంలో క్యాష్ తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సుమారు 12.5 బిలియన్ల డాలర్లు బ్యాంకుల నుంచి తీసుకున్నట్లు ఆమెపై కేసు ఉన్నది. అయితే స్కామ్ మొత్తం అమౌంట్ దాదాపు 27 బిలియన్ల డాలర్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ మొత్తం అమౌంట్ ఆ దేశ జీడీపీలో ఆరు శాతం అని తేలింది. ఈ ఫ్రాడ్ కేసులో అనేక మంది అధికారులు కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. హాంగ్‌కాంగ్‌కు చెందిన సంపన్న వ్యాపారవేత్త ను మిలాన్ పెళ్లి చేసుకున్నది. అయితే అతను కూడా ఈకేసులో విచారణ ఎదుర్కొంటున్నారు. ఫేక్ లోన్ దరఖాస్తులతో ఎస్సీబీ బ్యాంకు నుంచి భారీగా డబ్బును విత్‌డ్రా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# 15 రోజుల్లో టాటూలు తొలగించండి

**భువనేశ్వర్, నేటిధాత్రి:**




పోలీసుల శరీరంపై టాటూలు అవమానకరమని ఆ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో యూనిఫాం బయట కనిపించే పచ్చబొట్లను 15 రోజుల్లో తొలగించాలని పోలీస్ శాఖ ఆదేశించింది. పోలీస్ సిబ్బందిలో మర్యాద, సమగ్రతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఒడిశా పోలీస్ శాఖ ఈ మేరకు పోలీస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది. భువనేశ్వర్, కటక్ పరిధిలోని జంట నగరాల కమిషనరేట్లకు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (సెక్యూరిటీ) ఈ లేఖ జారీ చేసింది. కాగా, చాలా మంది పోలీస్ సిబ్బంది శరీరాలపై టాటూలున్నాయని ఆ లేఖలో పేర్కొన్నారు. 'ఒడిశా పోలీసులు, బెటాలియన్ ప్రతిష్టను ఇది దిగజార్చుతోంది. పచ్చబొట్లతో అసభ్యకరంగా, అభ్యంతరకరంగా కనిపిస్తున్నారు. ఈ అంశాన్ని పరిశీలించిన తర్వాత టాటూలను తొలగించాలని నిర్ణయించాం. యూనిఫాం ధరించినప్పుడు కనిపించే టాటూలను అనుమతించబోం' అని ఆర్డర్ జారీ చేశారు. మరోవైపు శరీరంపై టాటూలున్న పోలీసుల జాబితాలను సిద్ధం చేయాలని, 15 రోజుల్లో ఆదేశాలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఒడిశా పోలీస్ శాఖ ఆదేశించింది. అలాగే నిర్ణీత గడువులోగా టాటూలు తొలగించడంలో పోలీసులు విఫలమైతే, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆ ఉత్తర్వుల్లో హెచ్చరించింది. ముఖం, మెడ, చేతులు వంటి కనిపించే శరీర భాగాలపై టాటూలు వేయించుకోవద్దని పోలీసులకు సూచించింది.

# పాక్‌లో లోయలో పడ్డ బస్సు 17 మంది యాత్రికులు మృతి

**కరాచీ, నేటిధాత్రి:**




పాకిస్థాన్ లో యాత్రికులతో వెళుతున్న బస్సు లోయలో పడింది. ఈ ఘటనలో 17 మంది యాత్రికులు మృతిచెందారు. మరో 38 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన బలోచిస్తాన్ ప్రావిన్సులో జరిగింది. కుజ్‌దార్ జిల్లాలో ఉన్న సూఫీ మసీదు షా నురానీ వద్ద ప్రార్థనలు చేసేందుకు యాత్రికులు బస్సులో వెళుతున్నారు. అయితే కరాచీకి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతంలో బస్సు ప్రమాదానికి గురైంది. మృతుల కుటుంబాలకు మంత్రి మోషిన్ నక్వీ సంతాపం తెలిపారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్ల.. బస్సు లోయలో పడినట్లు తెలుస్తోంది. బస్సులో ఉన్నవారంతా సింధ్ ప్రావిన్సులో ఉన్న తట్ట పట్టణానికి చెందిన ప్యాసింజెర్లుగా గుర్తించారు. ఈద్ రోజున మధ్యాహ్నం 2 గంటలకు తట్టా పట్టణం నుంచి బస్సు బయలుదేరింది. రాత్రి 8 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగింది. గాయపడ్డవారిని కరాచీ సివిల్ ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు చెప్పారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి

కొత్తగూడ, నేటిధాత్రి:
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లోని వెలుబల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ, గంగారం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం.లో
పాల్గొన్న మంత్రి సీతక్క, ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం, ములుగు డీసీసీ అశోక్ కాంగ్రెస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కామెంట్ నేను ఎంపీ గా గెలిచినా వెంటనే ఏజెన్సీ లో రహదారులకు అనుమతులు తీసుకొస్తా. బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరిచి కార్పొరేట్ సంస్థలకు గొడుగు పడుతుంది. కెసిఆర్ తో తెలంగాణ కు ఒరిగింది ఎం లేదు..ములుగు నియోజకవర్గం అభివృద్ధి కోసం మంత్రి సీతక్క తో కలిసి నడుస్తా.నాకు ఓటేస్తే రాహుల్ గాంధీ కి ఓటేసినట్టే బీజేపీ ప్రభుత్వం లో ఆదివాసుల కు రక్షణ లేదు పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క గారి కామెంట్ బలరాం నాయక్ కేంద్ర మంత్రిగా వున్నప్పుడు మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో అద్భుతమైన అభివృద్ధి చేసిన చరిత్ర వున్నది దేశం కు రాహుల్ గాంధీ నాయకత్వం అనివార్యం అయింది.. భయపెట్టి, కేసులు పెట్టి బీజేపీ లో చేర్చుకునే విధానం మోడీ ది.. ప్రజలపై పన్నుల పర్వం సాగిస్తోంది బీజేపి టెక్నాలజీ పెరిగిందని చెప్పుకునే మోడీ పార్లమెంట్ ఎన్నికల కోడ్ 70 రోజులు విధించి తన ప్రచారం కోసం ప్రజలకు ఆటంకం కలిగిస్తున్నాడు..మనిషి స్వేచ్చాను కల్పించిందే కాంగ్రెస్ ప్రభుత్వం మోడీ, కెసిఆర్ మాటల గారడి ని నమ్మకండి దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ దిదేశాన్ని ఐక్యత చేయడం కోసం రాహుల్ గాంధీ జోడో యాత్ర చేస్తున్నాడు.. జిఓ, రిలయన్స్ లకు దోసిపెట్టి బిఎస్ఎన్ఎల్ కు అమ్మకానికి పెట్టాడు మోడీ. బిఆర్ఎస్ ప్రభుత్వం 7లక్షల కోట్ల అప్పు చేసింది...హామీలోని గ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేస్తాం. కులాల లొల్లిలు ఉండవద్దనే కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్పొరేషన్ ఏర్పాటు చేశాం....సీఎం 100 స్పీడ్ తో అభివృద్ధి చేస్తున్నాడు లీడర్స్ గ్రామాలను లీడ్ చేయాలి ప్రజల్లో మమేకం కావాలె బలరాం అన్న గెలిస్తే నాకు వెయ్యి ఏనుగుల బలం ఓటు బ్యాంక్ కోసం కుట్రలు జరుగుతాయి... జాగ్రత్తగా ఉండాలి. గిరిజనేతర భూముల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా.. మహిళలను కోటీశ్వరు లను చేయడమే ప్రభుత్వ లక్ష్యం నా తల్లి లాంటి నియోజకవర్గాన్ని



ఎల్లవేళలా కాపాడుకుంటా చేరికల్లో మంచివాళ్లనే ఎంచుకోండి బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం అని అన్నారు. సీతక్క ఆధ్వర్యంలో భారీగా చేరికలు దుర్గారాం వెలుబల్లి గ్రామలను బిఆర్ ఎస్ బిజెపి పార్టీ లనుంచి పలువురు నాయకులు కార్యకర్తలు మంత్రి సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిక అయ్యారు

## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే 197వ జయంతి వేడుకలు



**కాటారం నేటిధాత్రి:** కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలోబహుజన్ సమాజ్ పార్టీ కాటారం మండల మండల అధ్యక్షుడు బొడ్డు రాజ బాబు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాలకు అభ్యున్నతి కొరకు , విద్యాభివృద్ధి కోసము కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే అని వారు కొని ఆడారు , సమాజంలోని ప్రజలందరూ మహనీయుల ఆలోచన విధానంలో నడవాలని బొడ్డు రాజబాబు అన్నారు ఈ కార్యక్రమంలో కాటారం బి.ఎస్పి మండల ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా, నాయకులు మెట్టు పురుషోత్తం , బాపు తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఇంట్లో రంజాన్ వేడుకలు

తంగళ్ళపల్లి, నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మైనార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ హమీద్ ఇంట్లో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల అసెంబ్లీ అధ్యక్షులు చుక్క రాజశేఖర్ ముదిరాజ్ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళభరత్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ గడ్డం మధుకర్ తంగళ్ళపల్లి టౌన్ అధ్యక్షులు గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్ మండల రైతు సెల్



అధ్యక్షులు పొన్నం పరశురాములు సోషల్ మీడియా ఇన్చార్జ్ గుగ్గిళ్ళ అభినయ్, కిషన్ సీనియర్ నాయకులు కటకం రాజు తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మండల బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు



తంగళ్ళపల్లి, నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో స్థానిక బీ ర్ఎస్ పార్టీ నాయకులు షేక్ అబుబాకర్ మరియు మహమ్మద్ శంషర్ఇంట్లో ఈరోజు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వారి గృహంలో వారి కుటుంబ సభ్యులందరికీ గ్రామంలోని మైనార్టీ ప్రజలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి వేడుకల్లో సిరిసిల్ల ఫాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి సీనియర్ నాయకులు పడగల రాజు ఎంపిటిసి గుగ్గిళ్ళ లావణ్య అంజనేయులు జాగృతి మండల అధ్యక్షులు రామా గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండి మహేష్ రాజేశ్వరరావు జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## పూలే జయంతిల్లో పాల్గొన్న వివేకానంద డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి


కూకట్పల్లి, నేటిధాత్రి:
వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి ఆధ్వర్యం లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు రిక్షాపుల్లర్స్ కాలనీలో ఘనం గా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో వివేకా నందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గారాణి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు సూర్యప్రకాష్ రావు దొరపల్లి పరశు రాములు కొమ్మగళ్ళ మోజేస్ యూత్



కాంగ్రెస్ నాయకులు కిషన్రావు,నాగుల మల్లేష్ దుర్గారావు యాకయ్య ఆర్ లక్ష్మి యూసుఫ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో రంజాన్ శోభ మసీదుల్లో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

దేస్క్, నేటిధాత్రి:
“శరీరాన్ని కాదు పాపాన్ని శుష్కింపజేసు కోవాలి.. ఆహారాన్నే కాదు అపసవ్య ధోరణులనూ ఆపేయాలి.. మనసును చెడు ఆలోచనలకు దూరంగా ఉంచాలి.. అదే ఉపవాసం.. అలాంటి ప్రార్థనే దైవ సమ్మతం..” ఇదే రంజాన్ ఇచ్చే సందేశం. నగరంలో గురువారం రంజాన్ వేడుకలు జరుగనున్నాయి. శాంతి పూర్వక వాతావరణంలో రంజాన్ పండుగ నిర్వహించుకోవాలని ముస్లిం మత పెద్దలు సూచించారు. చార్మినార్, సికింద్రాబాద్, బహదూపుర, మెహిదీపట్నం తదితర ప్రాంతాల్లో రంజాన్ శోభ సంతరించుకున్నది.



## ఖురాన్ అవతరించిన మాసం రంజాన్,



**నిజాంపేట, నేటి ధాత్రి:** దివ్య ఖురాన్ అవతరించిన మాసం రంజాన్, నియమ నిష్టాలతో నెలరోజులపాటు ప్రతిరోజు ఐదు సార్లు నమాజులు, తరావిలు చేస్తూ ప్రత్యేక పాత్రను చేస్తారు. అలాగే ఉదయం సాహెర్ తో ప్రారంభించి ఇఫ్తార్ విరమణతో ముగించి ఉపవాసాలకు సెలవు పలికారు. మండలంలోని ముస్లిం సోదరులు ఉదయం కొత్త బట్టలు ధరించి సుగంధం పన్నీరు పూసుకుని ఉదయం 8 గంటలకు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ రంజాన్ పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా మత గురువు జనాభా అన్వర్ సాబ్ మాట్లాడుతూ ముస్లింలకు పవిత్రమైన మాసం రంజాన్ అని రంజాన్ సందర్భంగా 30 రోజులపాటు కటోర నియమాలతో ఉపవాస దీక్షలు చేసి ఉదయాన్నే షిర్ ఖుర్మా సేవించి ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రంజాన్ రోజున పేదలకు దానధర్మాలు చెయ్యాలి



గణపురం నేటిధాత్రి:
గణపురం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన ఎండి బాబా సిసి నేటి ధాత్రి పత్రికతో మాట్లాడుతూ రంజాన్ రోజున పేదలకు దానధర్మాలు ఎందుకు చేస్తారో పూర్వం పెద్దలను అడిగి తెలుసుకుంటే రంజాన్ నెలలో మరొక విశేషం అత్యధిక దానధర్మాలు చేయడం ధనవంతులైనవారు రంజాన్ నెలలో జకాత్ అచరించాలని ఖురాన్ బోధిస్తోంది ఆస్తిలో నుంచి కొంత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని జకాత్ అంటారు దీని ప్రకారం ప్రతి ధనికుడు మిగిలిన తన సంపద నుంచి 30% ధన, వస్తువులను ఏవైనా నిరుపేదలకు దానంగా యిస్తారు పేదవారు కూడా అందరితో పాటు పండుగను జరుపుకొనడానికి సంతోషంలో పాలుపంచుకునేందుకు ఈ జకాత్ ఉపయోగపడుతుంది అన్నారు

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ, నేటిధాత్రి:
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని ఈద్గా వద్ద రంజాన్ వేడుకల్లో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనల అనంతరం, ముస్లిం సోదరులను ఆత్మీయ అలింగణం చేసుకొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ప్రతి సంవత్సరం పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజులు లోక కళ్యాణ ఆర్థం అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉండి సమాజంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకుంటారని అన్నారు.. నెలరోజుల ఉపవాస దీక్షలో అనేక సత్ ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు సకాలంలో వర్షాలు పడి రాష్ట్రమంతా సుభిక్షంగా ఉంటూ ప్రజలు పాడి పంటలతో సుఖసంతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు.. రంజాన్ పర్వదినం శాంతి ప్రేమ దయ సౌభ్రతుత్వ గుణాలను పంచుతుందన్నారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో మీ ముందుకు వచ్చి మీ మద్దతు కోరిన సందర్భంలో మీరు నాపై నమ్మకం ఉంచి నా గెలుపులో భాగస్వామ్యం అయినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ముస్లిం సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మన లౌకిక దేశంలో అన్ని మతాల అన్ని కులాల అన్ని వర్గాల సమానం అన్నారు.. వేములవాడ పట్టణంలో జరిగే పండుగలు అన్ని కూడా మత సామ్రాస్యానికి ప్రత్యేకంగా నిలిచేలా హిందూ ముస్లిం భాయి భాయి అనేలా నిర్వహించుకోవాలన్నారు..
ఈ కార్యక్రమంలో మైనారిటీ మత పెద్దలు, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు

చిట్యాల, నేటిధాత్రి:
చిట్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిలి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ కాలంలో సామాజిక ఉద్యమాకారుడు అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని భారత జాతిపిత చదువుల తండ్రి మహాత్మ జ్యోతి రావు పూలే అన్నారు. ఆంగ్లేయులు, అగ్రవర్ణ భూస్వామ్య పెత్తందారులు ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా వారిని కుల వివక్షత బానిసత్వం. అవమానాలు హింసలు అంటరాని తనం మూఢనమ్మకాలు అస్పృశ్యత చదువు సంస్కారం తెలియని ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టారని తెలిపారు .చదువు సంస్కారం తెలియని ప్రజలకు విద్యా ను అందించాలని తన భార్య సావిత్రి భాయిపూలే ద్వారా మొట్ట మొదటి పాఠశాలను ఏర్పాటు చేశారని



చెప్పారు. మహిళలకు, ప్రజలకు చదువు సంస్కారం తెలియని వారిని చైతన్య వంతులను చేయడానికి ఎంతో క్రృషి చేశారని, వారిని ముందుకు నడిపించిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. దేశానికి ప్రజలకు వారు చేసిన సేవలు మరువలేనివన్నారు. నేటి తరం వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్యమల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య దుబ్యాల ఎంపిటిసి సంగి రవి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యాదర్శి జన్నె యుగేందర్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అండాలు అనిల్ అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి మ్యాదారి సునీల్ నాయకులు పుల్ల ప్రతాప్ మాసు రమేష్ గుర్రపు రాజమౌళి గుర్రం తిరుపతి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మాసు పవన్ దొడ్డి ఉషాకిరణ్ పుల్ల సతీష్ సంజయ్ శివ గడ్డం సదానందం ఆరేపెల్లి లక్ష్మణ్ జిల్లా ప్రచార కార్యాదర్శి గుర్రపు రాజేందర్ మండల నాయకులు గురుకుంట్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవ కారులు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు



**గొల్లపల్లి నేటిధాత్రి:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘసంస్కర్త, స్ఫూర్తి ప్రదాత సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కోమల్ల జలంధర్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి సమాజంలో విద్య నేర్చుకోవడం కొన్ని వర్గాలకే పరిమితం. సమాజంలో మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, అంటరానితనం, మహిళలు విద్యకు దూరం ఉండడం ఎక్కువగా ఉండేది వీటన్నిటి నిర్మూలనకు విద్య నేర్చుకోవడం ఒకటే మార్గమని మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు భావించి విద్య వ్యాప్తికి జీవితాంతం కృషి చేశారు. పూలే చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరిస్తూ సమాజ నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు జ్యోతిరావు పూలే దంపతుల జీవిత చరిత్రలు తెలియజేయాలని ఆయన చేసిన కృషిని మరువ లేమని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోస్కుల జలంధర్, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం యాదవ్, గొల్లపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ముదిరాజ్ సంఘం మండల గౌరవ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొంద్ల నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు కాసాని గంగాధర్, పట్టణ అధ్యక్షులు ఐతరవేనీ మల్లయ్య, చౌటపల్లి తిరుపతి, మ్యాదరి రమేష్, రత్నం, గంగాధర మధుసూదన్, నాగరాజ్, అజయ్, సాయి, సన్నీ, వర్ధన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రియుడితో పారిపోయేందుకు పిల్లలను చంపిన మహిళ

ముంబై, నేటిధాత్రి:
ప్రియుడితో కలిసి పారిపోయేందుకు పిల్లల అడ్డు తొలగించుకోవాలని మహిళ భావించింది. గొంతు నొక్కి వారిని చంపింది. పిల్లలు నిద్రపోతున్నట్లుగా భర్తను నమ్మించేందుకు ప్రయత్నించింది. చివరకు అసలు గుట్టును పోలీసులు రట్టు చేశారు. మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కిహిమ్ ప్రాంతంలో నివసిస్తున్న 25 ఏళ్ల శీతల్‌కు ఐదేళ్ల కుమార్తె ఆరాధ్య, మూడేళ్ల కుమారుడు సార్థక్ ఉన్నారు. వివాహేతర సంబంధం ఉన్న ప్రియుడు సాయినాథ్ జాదవ్‌తో కలిసి పారిపోయేందుకు పిల్లలు అడ్డుగా ఉన్నారని ఆమె భావించింది. మార్చి 31న గొంతు నొక్కి వారిని చంపింది. కాగా, శీతల్ భర్త సదానంద్ ఇంటికి తిరిగి వచ్చాడు. పిల్లలు బెడ్‌పై అచేతనంగా ఉండటాన్ని గమనించాడు. భార్యను అడగ్గా వారు నిద్రపోతున్నారని



ఆమె చెప్పింది. అనుమానించిన సదానంద్ పిల్లలను ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అయితే వారు మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఇద్దరు పిల్లల మృతిపై దర్యాప్తు చేపట్టారు. శీతల్, సాయినాథ్ జాదవ్ మధ్య వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుసుకున్నారు. ఈ విషయంపై భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నాయని గ్రహించారు. దీంతో పోలీసులు శీతల్‌ను గట్టిగా ప్రశ్నించగా అసలు విషయం చెప్పింది. ప్రియుడు సాయినాథ్‌తో పారిపోయేందుకు అడ్డుగా ఉన్న పిల్లలను గొంతునొక్కి చంపినట్లు ఒప్పుకుంది. శీతల్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## ఉక్రెయిన్‌కు నాలుగు నౌకల ఆయుధాలు!



దేస్క్, నేటిధాత్రి:
రష్యాతో యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్‌కు అమెరికా పెద్ద ఎత్తున సైనిక సహకారం అందిస్తున్నది. ఇప్పటికే ఎన్నో రకాల ఆయుధాలను సరఫరా చేసిన అగ్రరాజ్యంగా తాజాగా నాలుగు నౌకల ఆయుధాలను ఉక్రెయిన్‌కు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. భారీగా ఆయుధాలను యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటు దారులకు ఇరాన్ పంపుతున్నది. ఆ ఆయుధాలను అమెరికా నేవీ స్వాధీనం చేసుకున్నది. యూఎస్ నేవి వేలల్లో అసాల్ట్ రైఫిల్స్, మిలియన్ కంటే ఎక్కువ రౌండ్స్ మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకుంది. గతేడాది నుంచి బైడెన్ పరిపాలన స్వాధీనం చేసుకున్న ఆయుధాలను చట్టబద్ధంగా ఉక్రెయిన్ సైన్యానికి పంపేందుకు సిద్ధం చేస్తున్నది ఉక్రెయిన్‌కు సహాయం చేసేందుకు ఇరాన్ నుంచి స్వాధీనం చేసుకున్న 5వేలకుపైగా ఏకే-47లు, రాకెట్ లాంచర్లు, వేల రౌండ్ల మందుగుండు సామగ్రిని పంపుతున్నట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. రష్యాపై యుద్ధంలో ఉక్రెయిన్ తీవ్రమైన ఆయుధాలు, సామగ్రి కొరతతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. మరిన్ని నిధులను ఆమోదించే వరకు సొంత నిల్వ నుంచి యుద్ధ సామగ్రి పంపలేమని యూఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి. సెంట్రల్ కమాండ్ సెంట్‌కామ్ ఏప్రిల్ 4న ప్రభుత్వం ఉక్రెయిన్ సాయుధ దళాలకు 5వేలకుపైగా %కాఖ%-47 మెషిన్ గన్‌లు, స్నిపర్ రైఫిల్స్, ఆపీజీ-4, ఐదులక్షల రౌండ్ల మందుగుండు సామగ్రిని పంపిణీ చేసిందని తెలిపింది. రష్యా దురాక్రమణ నుంచి ఉక్రెయిన్‌ను రక్షించేందుకు ఈ ఆయుధాలు దోహదపడతాయని సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఇక అమెరికా సైన్యం 2021 మే 22 నుంచి 2023 ఫిబ్రవరి 15 మధ్య నాలుగు నౌకల నుంచి ఈ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నది.

## వేసవిలో దాహార్తి తీరేందుకు
# ఈ సూపర్ ఫ్రూట్స్ బెస్ట్

మండే ఎండల్లో ఎంత నీరు తాగినా దాహార్తి తీరదు. వేసవిలో శరీరం హైడ్రేషన్ కోల్పోకుండా చూసుకోవడం కీలకం. నీరు అధికంగా ఉండే పండ్లు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు లభించడంతో పాటు డీహైడ్రేషన్ బారినపడకుండా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధికంగా నీరు ఉండే పండ్ల రసాలు, స్మూతీలు, స్నాక్స్ ను ఎంచుకోవడం మేలని సూచిస్తున్నారు. వేసవిలో సూపర్‌ఫ్రూట్‌గా వాటర్‌మెలన్ తీసుకోవచ్చు. ఇందులో దాదాపు 90 శాతం నీరు ఉండటంతో వేసవిలో ఈ పండును తీసుకోవడం పోషకాల పరంగా, వివిధ వ్యాధుల ముప్పును నివారించేందుకూ ఉపకరిస్తుంది. వాటర్‌మెలన్‌లో ఉండే ఆమినో యాసిడ్ రోగనిరోధక వ్యవస్ధను బలోపేతం చేస్తుంది.

ఇక ఫ్లేవనాయిడ్స్, ఫైటోన్యూట్రియంట్స్, ఫైబర్, విటమిన్ సీ, మాంగనీస్, ఫోలేట్, పొటాషియం వంటి ఎన్నో పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే స్ట్రాబెర్రీస్‌ను కూడా సమ్మర్ ఫ్రూట్స్‌లో భాగంగా తీసుకోవచ్చు. ఇవి చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించడంతో పాటు జీర్ణక్రియ



సాఫీగా సాగేందుకు ఉపకరిస్తాయి. ఇక సమ్మర్‌లో తీసుకోవాల్సిన ఐదు ఫ్రూట్స్‌ను పరిశీలిస్తే..

**వాటర్‌మెలన్ ,స్ట్రాబెర్రీస్,ఆరెంజ్,మస్క్‌మెలన్,లిచి**

# వ్యాయామంతో నిద్రలేమికి చెక్

**వారానికి ఎన్ని గంటలు వ్యాయామం చేయాలంటే..!**

శారీరకంగా చురుకుగా ఉండే వారు మెరుగ్గా నిద్రిస్తారని నూతన అధ్యయనం వెల్లడించింది. వారానికి రెండు, మూడు సార్లు కనీసం గంట పాటు వ్యాయామం చేస్తే చాలు కంటి నిండా కునుకుతీసేందుకు సరిపోతుందని పరిశోధకులు తెలిపారు. శారీరకంగా చురుకుగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా అత్యధిక జనాభాను ఇన్‌సోమ్నియా పట్టిపీడిస్తోందని, ఇదే నిద్ర లేమికి ప్రధాన కారణమని పరిశోధకులు చెబుతున్నారు. ఇన్‌సోమ్నియాతో ఇతర ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయని పేర్కొన్నారు. ఇక నిద్రలేమితో గుండె పోటు, స్ట్రోక్, ఊబకాయం, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలు వెంటాడతాయి. శారీరకంగా చురుకుగా ఉండేవారిలో నిద్రలేమి సమస్య ఉండదని పలు సర్వేలు వెల్లడించినా అయితే ఎంతమేర వ్యాయామం సరైన నిద్రకు అవసరమనే దానిపై తాజా అధ్యయనం దృష్టి సారించింది. ఈ సర్వేలో భాగంగా ఐస్‌ల్యాండ్‌లోని రెజవిక్ యూనివర్సిటీ నేతృత్వంలో యూరప్‌కు చెందిన పరిశోధకులు 4,399 మందికి సంబంధించిన డేటాను విశ్లేషించారు. శారీరకంగా చురుకుగా ఉ ండే వారిలో ఇన్‌సోమ్నియా లక్షణాలతో పాటు నిద్రలేమి



సమస్యలు తక్కువగా ఉండే అవకాశం ఉందని ఈ అధ్యయనం గుర్తించింది. పలు ఐరోపా దేశాలకు చెందిన వీరిని పదేండ్ల పాటు పరిశీలించిన అనంతరం ఈ నిర్ధారణకు వచ్చారు.

## ఇంట్లోనే బాదాం మిల్క్ తయారు చేసుకోండిలా..
# ఎండాకాలం చల్లచల్లగా..!

ఎండలు మండిపోతున్నాయి. పగటిపూట బయటికి వెళ్లాలంటే జనం భయంతో వణికిపోతున్నారు. అ ఎండల తాకిడికి ఏదైనా చల్లగా తాగితే బాగుండు అని ప్రతి ఒక్కరికీ అనిపిస్తుంది. వివిధ రకాల పండ్ల జ్యూస్‌లతోపాటు చల్లచల్లటి బాదాం మిల్క్ కూడా వేసవి తాపం నుంచి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తుంది. ఈ చల్లచల్లని బాదాం పాలను మీరు ఇంట్లో కూడా తయారు చేసుకోవచ్చు. మరి ఇంట్లోనే బాదంపాలు తయారు చేసుకోవడం ఎలాంగో ఇప్పుడు తెలుసుకుందాం



### కావాల్సిన పదార్థాలు

బాదంపప్పులు – 1 కప్పు

జీడిపప్పు –1 కప్పు

చక్కెర – 100 గ్రాములు

యాలకుల పొడి – 1/2స్పూన్

పాలు – 1/2 లీటర్

### తయారీ విధానం

ముందుగా బాదాంపప్పు, జీడిపప్పును మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. ఈ పొడిని పక్కన పెట్టుకుని మరో గిన్నెలో వెన్న తీయని పాలను మరిగించుకోవాలి. మరిగిన పాలలో యాలకుల పొడి, చక్కెర వేసి బాగా కలుపుకోవాలి. తర్వాత ముందే పొడిచేసి పెట్టుకున్న బాదాం, జీడిపప్పు మిశ్రమాన్ని పాలల్లో కలుపాలి. ఆపై చిన్న మంట మీద 10 నిమిషాలపాటు మరగనివ్వాలి. తర్వాత స్టవ్ ఆఫ్ చేసి ఆ మిశ్రమాన్ని చల్లారబెట్టుకోవాలి. ఆ తర్వాత ఈ బాదాం పాలను గ్లాసుల్లో పోసి, పైన సన్నగా తరిగిన బాదాం, జీడిపప్పులు చల్లుకుని కాసేపు ఫ్రిడ్జ్‌లో పెట్టుకోవాలి. అంతే చల్లచల్లటి బాదాం పాలు రెడీ. రోజూ ఇలా బాదం మిల్క్ చేసి పిల్లలకు తాగిస్తే ఆరోగ్యంగా ఉంటారు. బయట లభ్యమయ్యే రసాయన మిశ్రమాలతో కూడిన డ్రింక్స్ కంటే ఇంట్లో చేసుకునే ఇలాంటి డ్రింక్స్ చాలా మంచిది.

బాదాం పాలలోని బాదాం, జీడిపప్పు శరీరానికి కావాల్సిన ఆరోగ్యకరమైన కొవ్వులను అందిస్తాయి. అదేవిధంగా చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. బరువును తగ్గించడంలోనూ తోడ్పడుతాయి. బాదంపప్పు రోజూ తింటే మెదడు కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇక ఇందులోని పాలు శరీరానికి కాల్షియం అందిస్తాయి. ఇది పిల్లలకు శక్తినిచ్చి ఏకాగ్రతతో చదివేలా చేస్తుంది. బాదం, జీడిపప్పు, పాలు పిల్లల ఆరోగ్యానికి మేలు చేస్తాయి.



# పర్పుల్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం మీ సొంతం

పర్పుల్ కలర్ మీకు ఇష్టమైతే మీ ప్లేట్‌లోనూ అది ఉండేలా చూసుకునే సమయం వచ్చేసింది. సహజంగా పర్పుల్ రంగులో ఉండే పండ్లు, కూరగాయల్లో చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాడి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. పర్పుల్ వర్ణంలో ఉ ండే ఆహార పదార్ధాల్లో మొక్కల ఆధారిత యాంటీఆక్సిడెంట్స్ పాలీపెనాల్స్ అధికంగా ఉంటాయని జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ మెటబాలిజంలో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది.పాలీపెనాల్స్ చర్మ క్యాన్సర్ ముప్పును తగ్గించడమే కాకుండా చర్మం కాంతులీనేలా చేస్తాయి. ఇక ద్రాక్ష, కిస్‌మిస్‌లు అధికంగా తీసుకోవడం ద్వారా చర్మాన్ని అల్ట్రావయలెట్ రేడియేషన్‌కు గురికాకుండా నిలువరిస్తాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. ఇక బీట్రూట్ జ్యూస్ తరచూ తీసుకోవడం ద్వారా ఇన్‌ఫ్లమేషన్ తగ్గడంతో పాటు శరీరంలో రక్త సరఫరా మెరుగవుతుందని ఇది చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని వెబ్‌ఎండీ తెలిపింది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కణాలను కాపాడటంలో బీట్రూట్ కీలకంగా పనిచేస్తుందని జర్నల్ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి క్యాన్సర్ సహా చర్మ వ్యాధులకు దారితీస్తుంది. ఇంకా చర్మ సంరక్షణకు, నునుపైన చర్మం కోసం ప్యాషన్ ఫ్రూట్, పర్పుల్ క్యాబేజ్, వంకాయలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని పరిశోధకలు సూచిస్తున్నారు.

# దగ్గు, జలుబుకు ఈ మసాలా దినుసులతో చెక్


వైరస్‌ల కారణంగా శ్వాసమార్గంలో ఇన్ఫెక్షన్లతో దగ్గు, జలుబు బాధిస్తుంటాయి. ఈ ఇన్ఫెక్షన్స్ ఫలితంగా ముక్కు కారడం, దగ్గు, గొంతు నొప్పి, జ్వరం వంటి లక్షణాలు వెంటాడుతాయి. అయితే మన వంటింట్లో అందుబాటులో ఉండే మసాలా దినుసులతో వీటికి చెక్ పెట్టవచ్చని న్యూట్రిషనిస్ట్ అంజలి ముఖర్జీ చెప్పుకొచ్చారు.

మిరియాల పొడిలో ఉండే పైపరైన్ అనే పదారం యాంటీమైక్రోబయల్స్‌తో నిండిఉంటుందని, ఇది దగ్గు, జలుబు లక్షణాలను నివారిస్తుందని ఆమె చెబుతున్నారు. శ్వాస మార్గంలో ఇబ్బందులను నిరోధించడంలోనూ మిరియాలు సమర్ధవంతంగా పనిచేస్తాయి.

ఇక యాంటీ ఇన్‌ఫ్లమేటరీ పదార్ధాలు పుష్కలంగా ఉండే దాల్చిన చెక్క సైతం శరీరంలో వాపు ప్రక్రియను నివారించి శ్వాస మార్గంలో సమస్యలను నివారిస్తుంది. గొంతు నొప్పి, దగ్గు వంటి లక్షణాల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇక లవంగాలు, యాలకులు సైతం దగ్గు, జలుబు లక్షణాలను నిలువరిస్తాయని అంజలి ముఖర్జీ చెప్పుకొచ్చారు.



# ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్ధితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉ ండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

# ఈ సూపర్ ఫుడ్‌తో సంతాన సాఫల్యత మెరుగు

భార్యాభర్తలు తల్లితండ్రులుగా మారాలని తపిస్తుంటారు. కుటుంబాన్ని విస్తరించాలని, తామిద్దరూ ముగ్గురు కావాలని కలలు కంటారు. ఆధునిక జీవితంలో మారిన జీవనశైలి కారణంగా సంతాన సాఫల్యత సవాల్‌గా మారిన తరుణంలో వైద్య సలహాలతో పాటు ఇందుకు తగిన ఆహారం కూడా కీలకమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.






# పెండ్లి విషయం అందుకే చెప్పలేదట తాప్సీ..!


అగ్ర కథానాయిక తాప్సీ ఇటీవలే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. చిరకాల స్నేహితుడు, డెన్మార్క్ బ్యాడ్మింటన్ ప్లేయర్ మాథియస్ బోతో ఈ భామ మార్చి 23న పెళ్లిపీటలెక్కింది. కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో అత్యంత గోప్యంగా ఈ వివాహం జరిగింది. పెళ్లి తాలూకు ఫొటోలు కూడా బయటకు రాలేదు. ఇండస్ట్రీకి చెందిన తాప్సీ సన్నిహిత మిత్రులు తమ సోషల్‌మీడియా ఖాతాల్లో పోస్ట్ చేసిన ఫొటోల ద్వారా పెళ్లి విషయం బయటకు వచ్చింది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన వివాహం గురించి స్పందించింది తాప్సీ. పెళ్లి గురించి అందరూ చర్చించుకోవడం తనకు ఇష్టం లేదని, అందుకే అనవసర ఆర్భాటాలకు దూరంగా నిరాడంబరంగా పెళ్లి చేసుకున్నానని తెలిపింది. ఆమె మాట్లాడుతూ 'నా కుటుంబం, సన్నిహితుల అంగీకారంతోనే పెళ్లి చేసుకున్నా. నా పెళ్లి గురించి ప్రపంచం మొత్తానికి తెలియాల్సిన అవసరం లేదనిపించింది. అంత మాత్రాన ఎప్పటికీ రహస్యంగా ఉంచాలనుకోవడం లేదు. ప్రస్తుతానికైతే నా పెళ్లి ఫొటోలను షేర్ చేసే ఆలోచన లేదు. భవిష్యత్తులో నా అభిప్రాయం మారితే అప్పుడు ఫొటోలను పంచుకుంటాను' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ భామ హిందీలో 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' చిత్రంలో నటిస్తున్నది.







## రామ్ చరణ్‌కు అరుదైన గౌరవం.. గౌరవ డాక్టరేట్ ప్రకటించిన వేల్స్ యూనివర్సిటీ



'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం ద్వారా ప్రపంచవ్యాప్తంగా పేరు సంపాదించుకున్నారు టాలీవుడ్ అగ్ర హీరో రామ్‌చరణ్ ఈ గ్లోబల్ స్టార్‌కు తాజాగా మరో అరుదైన గౌరవం దక్కింది. చెన్నైకి చెందిన వేల్స్ యూనివర్సిటీ చరణ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. ఈ నెల 13న జరగనున్న విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ వేడుకల్లో చరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని గౌరవ డాక్టరేట్‌ను అందుకోనున్నారు. కళా రంగంలో రామ్ చరణ్ అందించిన సేవలకు గానూ డాక్టరేట్ అందిస్తున్నట్లు తెలిసింది. ఈ వేడుకకు చరణ్ తోపాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. ఇక రామ్ చరణ్‌కు ఈ అరుదైన గౌరవం దక్కడంపై మెగా అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా మెగా పవర్ స్టార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం రామ్‌చరణ్ గేమ్‌ఛేంజర్ లో నటిస్తున్న విషయం తెలిసిందే. స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ చిత్రంలో రాజోలు భామ అంజలి, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, నవీన్ చంద్ర, శ్రీకాంత్, సముద్రఖని, జయరాయ్, సునీల్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. గేమ్ ఛేంజర్‌కు పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ మూవీకి ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. మరోవైపు 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో కూడా చరణ్ నటిస్తున్నారు. ఆర్‌సీ 16 వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం ఇటీవలే హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాగ్‌డ్రాప్‌తో వస్తున్న ఈ సినిమాకు ఆస్కార్ అవార్డు విజేత ఏ.ఆర్.రెహమాన్ సంగీతం అందించనుండగా.. మైత్రీమూవీ మేకర్స్ సమర్పిస్తున్నది. వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలపై వెంకటసతీశ్ కిలారు అత్యంత భారీ వ్యయంతో ఈ సినిమాను నిర్మించనున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ మొదలు కానుంది.

## చైతూని ఎందుకు మోసం చేశావ్. నెటిజన్‌కు స్ట్రాంగ్ రిప్లయ్ ఇచ్చిన సమంత



టాలీవుడ్ క్యూట్ కపుల్‌గా పేరు పొందిన సమంత అక్కినేని నాగచైతన్య తమ వైవాహిక బంధానికి ముగింపు పలికిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఎవరి పనుల్లో వారు బిజీగా గడుపుతున్నారు. నాగ చైతన్య ప్రస్తుతం తండేల్ అనే సినిమా చేస్తుండగా.. సమంత సిటడెల్ అనే వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే రీసెంట్‌గా సమంత నెటిజన్లతో ముచ్చటించగా.. ఓ నెటిజన్ సమంతను ట్యాగ్ చేస్తూ.. సమంత గారు మీ అమాయకపు భర్తని ఎందుకు మోసం చేసారు..? అంటూ కామెంట్ పెట్టాడు. అయితే ఈ ప్రశ్నకు గట్టి కౌంటర్ ఇచ్చింది సమంత. సమంత బదులిస్తూ.. సారీ ఇలాంటి ఆరోపణలు చేయడం మీకు మంచిది కాదు. మీకు ఇంకా బలమైనవి కావలి. మీ ఆలోచనల్లో మార్పు రావాలి. మీకు అంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను అంటూ సామ్ కామెంట్ చేసింది. దీంతో ఈ పోస్ట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జూ. ఎన్టీఆర్


పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు టాలీవుడ్ స్టార్ హీరో యంగ్ టైగర్ ఎన్టీఆర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపాడు. అందరికీ ఈద్ ముబారక్! ఈ ఈద్ మీకు సంతోషం, శాంతి శ్రేయస్సును తీసుకురావాలి అంటూ ఎన్టీఆర్ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. ఇక సినిమాల విషయానికి వస్తే.. ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివదర్శకత్వంలో 'దేవర' అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా వస్తున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్ దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## సూర్య కంగువ రిలీజ్ అనౌన్స్‌మెంట్ అప్పుడేనా..?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న చిత్రం కంగువ శివ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో సూర్య 42 ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. కాగా ఈ సినిమా ఎప్పుడు థియేటర్లలో సందడి చేస్తుందనే దానిపై నెలకొన్న డైలామాకు చెక్ పెడుతూ.. ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఏప్రిల్ 14న విడుదల తేదీపై క్లారిటీ రాబోతుందట. అంతేకాదు కంగువ టీం ఆగస్టు 22, సెప్టెంబర్ 12 తేదీలను పరిశీలిస్తుందన్న వార్తలు వస్తున్నాయి. మరి వీటిలో ఏదో ఒక తేదీలోనే వస్తుందా..? లేదంటే కొత్త డేట్ ఏదైనా ఫిక్స్ చేస్తారా.. అనేదానిపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది. మేకర్స్ అద్భుతాన్ని చూసేందుకు రెడీగా ఉండండి.. మీ వ్యక్తిగత స్క్రీన్లను మంటపెట్టించేందుకు రాబోతుంది.. అంటూ లాంఛ్ చేసిన %ఖుఅస్త్రబఝు ఎఝంవతీ%లో సూర్య, బాబీడియోల్ పోటీ పడి మరీ తమలోని కొత్త యాంగిల్‌ను ప్రేక్షకులకు చూపించబోతున్నారని గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ చిత్రంలో బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో భయపెట్టించడం ఖాయమని టీజర్ చెబుతోంది. ఇప్పటికే కంగువ పోస్టర్‌లో సూర్య ఓ వైపు వారియర్‌గా కత్తి పట్టుకుని.. మరోవైపు స్టైలిష్ లుక్‌లో మ్యాజిక్ చేస్తున్నాడు. మరోవైపు బాబీడియోల్ ఉధిరన్‌గా రక్తంతో ఉన్న చేయి థ్రిల్లింగ్ లుక్‌లో కనిపిస్తూ గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాడు. ఈ చిత్రంలో దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న కంగువ 3డీ ఫార్మాట్‌లో కూడా సందడి చేయనుంది. సూర్య కెరీర్‌లో అదిరిపోయే ఆల్బమ్స్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.




## గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది స్టన్నింగ్‌గా గోపీచంద్ విశ్వం ఫస్ట్ స్ట్రైక్




టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ దర్శకత్వంలో నటిస్తున్న సినిమా 32. ఈ చిత్రాన్ని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై పాపులర్ డిస్ట్రిబ్యూటర్ కమ్ ఎగ్జిబిటర్ వేణు దొండెపూడి పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి విశ్వం టైటిల్‌ను ఫైనల్ చేశారు. ముందుగా చెప్పినట్టుగానే ఫస్ట్ స్ట్రైక్‌ను లాంచ్ చేశారు. తెగిపడటం.. తెగించగలడం క్రమాన ఫలితం.. విధాత విశ్వం అంటూ గూస్‌బంప్స్ తెప్పించే టైటిల్ ట్రాక్‌తో సాగే ఫస్ట్ స్ట్రైక్ గోపీచంద్‌ను నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది. దీనిపై నా పేరు ఉంది.. అంటూ హిందీలో డైలాగ్ చెబుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు మ్యాచో స్టార్. ఈ సారి యాక్షన్ ప్యాక్‌డ్ ఎంటర్‌టైనర్‌తో వస్తున్నట్టు చెప్పకనే చెబుతున్నాడు శ్రీనువైట్ల. ప్రొడక్షన్ కార్యక్రమాల పూర్తయిన తర్వాత మరిన్ని అప్‌డేట్స్ షేర్ చేసేందుకు రెడీ అవుతున్నారు మేకర్స్. ఈ చిత్రంలో కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి గోపీమోహన్ స్క్రీన్ ప్లే సమకూరుస్తుండగా.. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. గోపీచంద్ ఈ సారి ఫుల్ లెంగ్త్ యాక్షన్ ప్యాక్‌డ్ ఎంటర్‌టైనింగ్ రోల్‌తో రాబోతున్నట్టు ఫస్ట్ స్ట్రైక్‌తో అర్థమవుతోంది. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌లో వస్తున్న తొలి సినిమా కావడంతో మంచి విజయం సాధించాలని ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు మూవీ లవర్స్.



# క్రీడాధాత్రి

12-04-2024 శుక్రవారం



## పతక ఆశలు ఆవిరి..

### సింధు, ప్రణయ్ ఇంటికి

భారత స్టార్ షట్లర్లకు మరో షాక్ తగిలింది. ప్రతిష్మాత్మక బ్యాడ్మింటన్ ఆసియా చాంపియన్‌షిప్స్ లో పతకంపై ఆశలు రేపిన పీవీ సింధు, హెచ్‌హెస్ ప్రణయ్‌ల పోరాటం ముగిసింది. ప్రీ క్వార్టర్స్‌లోనే ఇద్దరూ వెనుదిరిగారు. దాంతో, టైటిల్‌పై ఉన్న కాస్త ఆశలు ఆవిరయ్యాయి. గురువారం ఆరోసీడ్ హన్ యూ చేతిలో సింధు కంగుతినగా.. లీ చన్ యీ ధాటికి ప్రణయ్ నిలబడలేకపోయాడు.
తొలి రౌండ్‌లో అద్భుత పోరాటపటిమతో గెలుపొందిన సింధు.. రెండో రౌండ్‌లో తేలిపోయింది. చైనాకు చెందిన హన్ లీ విజృంభించగా 18-21, 21-13, 17-21తో సింధు ఓటమి పాలైంది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో ప్రణయ్ కీలక పోరులో తడబడ్డాడు. లిన్ చున్ రాకెట్ వేగానికి బదులివ్వలేక 18-21, 11-21తో మ్యాచ్ చేజార్చుకున్నాడు. ఇక డబుల్స్‌లోనూ అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టో జోడీ రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. మూడో సీడ్ నమీ మస్త్యుమ్య, చిహరు షిదా జంట చెలరేగడంతో అశ్విని, తనీశ చేతులెత్తేశారు. రెండు సెట్లలో కనీస పోటీ ఇవ్వని భారత జోడీ 21-17, 21-12తో చిత్తుగా ఓడిపోయింది.

# బుజ్జగింపులు షురూ..

## రోహిత్ శర్మకు ముంబై ఇండియన్స్ భారీ ఆఫర్!



ఐపీఎల్ 2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రోహిత్ శర్మకు సంబంధించి రోజుకో వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. తాజాగా ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ ఓనర్ ఆకాశ్ అంబానీ, రోహిత్ శర్మ ఒకే కారులో ప్రయాణించడం హాట్ టాపిక్‌గా మారింది.
ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా వేదికగా వైరల్ కాగా.. ఆకాశ్ అంబానీ, రోహిత్ శర్మ ఒకే కారులో ప్రయాణించడంపై అనేక ఊహాగానాలు తెరపైకి వస్తున్నాయి. ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందు ముంబై ఇండియన్స్.. తమ కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తొలగించి హార్దిక్ పాండ్యాకు అప్పగించిన విషయం తెలిసిందే.

### రోహిత్ అసంతృప్తి..

అయితే ఈ నిర్ణయంపై రోహిత్ శర్మ అసంతృప్తిగా ఉన్నాడనే ప్రచారం జోరుగా సాగుతోంది. హిట్ మ్యాన్ ఫ్యాన్స్ అయితే ఈ నిర్ణయాన్ని ఏ మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రతీ మ్యాచ్ సందర్భంగా తమ నిరసనను తెలియజేయడంతో పాటు హార్దిక్ పాండ్యాను గేలి చేస్తున్నారు. కొందరైతే ముంబై ఇండియన్స్ జట్టును వదిలేయాలని రోహిత్ శర్మను సూచిస్తున్నారు.

వచ్చే ఏడాది ఐపీఎల్ మెగా వేలం జరగనున్న నేపథ్యంలో రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ జట్టును వదిలేసే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది. రోహిత్ వేలంలోకి వస్తే తీసుకునేందుకు మిగతా ఫ్రాంచైజీలన్నీ సిద్దంగా ఉన్నాయి.

### రోహిత్ కోసం లక్నో, ఢిల్లీ రెడీ..

ఇప్పటికే లక్నో సూపర్ జెయింట్స్ కోచ్ జస్టిన్ లాంగర్.. రోహిత్ శర్మను ట్రాన్స్‌ఫర్ విండో ద్వారా తీసుకునేందుకు సిద్దంగా ఉన్నామని ప్రకటించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ డైరెక్టర్ సౌరవ్ గంగూలీ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మను తీసుకునేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రకటించాడు.
వచ్చే ఏడాది మెగా వేలం జరగనున్న నేపథ్యంలో ఆటగాళ్లను ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చా లేదా? అనే విషయంపై క్లారిటీ లేదు. మెగా ఆక్షన్ నిబంధనల ప్రకారం ఒక జట్టు గరిష్టంగా నలుగురు ఆటగాళ్లను మాత్రమే తీసుకునే అవకాశం ఉంది. మిగిలిన ఆటగాళ్లందరినీ వేలంలోనే తీసుకోవాల్సి ఉంటుంది.


### ముంబై ఇండియన్స్ బుజ్జగింపులు..

ఈ రూల్స్‌ను మార్చాలని, 8 మందిని తీసుకునే అవకాశం ఇవ్వాలని ఫ్రాంచైజీలు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌ను కోరుతున్నట్లు కూడా వార్తలు వచ్చాయి.
అయితే రోహిత్ శర్మను మరో జట్టులోకి పంపేందుకు ముంబై ఇండియన్స్ సుముఖంగా లేనట్లు తెలుస్తోంది.
కెప్టెన్సీ మార్పుతోనే తమ జట్టు బ్రాండ్ వాల్యూకు తీవ్ర నష్టం జరిగిందని గుర్తించిన ఆ ఫ్రాంచైజీ ఓనర్స్.. రోహిత్ శర్మను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆకాశ్ అంబానీ.. రోహిత్ శర్మతో కారులో ప్రయాణించినట్లు ప్రచారం జరుగుతోంది.

### భారీ ఆఫర్..

అవసరమైతే ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలను మళ్లీ తిరగి కట్టబెట్టేందుకు కూడా ఆ ఫ్రాంచైజీ సిద్దమైనట్లు సమాచారం. ఐపీఎల్ 2024 సెకండాఫ్‌లోనే ఈ నిర్ణయం తీసుకోవచ్చనే వాదను కూడా వినిపిస్తోంది.
బిజినెస్ వర్గాలు మాత్రం జట్టును వీడకుండా ఉండేందుకు రోహిత్ శర్మకు ఆ ఫ్రాంచైజీ భారీ ఆఫర్ ఇచ్చిందని, తమ వ్యాపారాల్లో భారీ విలువైన షేర్లు ఇచ్చేందుకు కూడా సిద్ధమైందని పేర్కొంటున్నాయి. ఏది ఏమైనా మరికొద్ది రోజుల్లోనే ఈ విషయంపై క్లారిటీ రానుంది.

# గంభీర్ అలా చేసినందుకు జనాలు బాధపడ్డారు : విరాట్ కోహ్లీ



ప్రస్తుతం జనాలు ఆట కంటే మసాలను ఎక్కువ కోరుకుంటున్నారని, ఆటగాళ్ల గొడవలు, వాగ్వాదాలను ఎక్కువగా ఆస్వాదిస్తున్నారని టీమిండియా స్టార్ బ్యాటర్, ఆర్‌సీబీ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అన్నాడు. ఐపీఎల్ కారణంగా నవీన్ ఉల్ హక్, గౌతమ్ గంభీర్‌తో తనకు జరిగిన చిన్నపాటి వాగ్వాదాన్ని జనాలు బాగా ఎంజాయ్ చేశారని తెలిపాడు.
ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ నేపథ్యంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నవీన్ ఉల్ హక్, గౌతమ్ గంభీర్‌తో గొడవకు ముగింపు పలకడంతో జనాలు తీవ్ర నిరాశకు గురయ్యారని అభిప్రాయపడ్డాడు.

### వారికి అది నచ్చలేదు

'ఈ సీజన్‌లో నా ప్రవర్తనతో జనాలంతా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఎందుకంటే నేను నవీన్ ఉల్ హక్‌ను హగ్ చేసుకున్నాను. ఆ తర్వాత గౌతీ భాయ్ నన్ను హగ్ చేసుకున్నాడు. దాంతో జనాలకు కావాల్సిన మసాలకు ముగింపు పడింది(నవ్వుతూ).'అని కోహ్లీ చెప్పుకొచ్చాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.
ఐపీఎల్ 2023 సీజన్‌లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నవీన్ ఉల్ హక్‌తో విరాట్ కోహ్లీకి చిన్నపాటి వాగ్వాదం జరిగింది. కోహ్లీ పదే పదే పిచ్‌పై పరుగెడుతున్నాడని నవీన్ ఉల్ హక్ అంపైర్లకు ఫిర్యాదు చేశాడు. అయితే తాను పరుగెత్తలేదని, తన షూ మట్టిని కోహ్లీ చూపించాడు. ఈ చర్యలను గంభీర్, నవీన్ ఉల్ హక్‌తో పాటు జనాలంతా అపార్థం చేసుకున్నారు.


### షూ చూపించడంతో..

నవీన్ ఉల్ హక్ తన కాలి మట్టితో సమానమని కోహ్లీ అన్నాడని భావించారు. దాంతో మ్యాచ్ ముగిసిన తర్వాత షేక్ హ్యాండ్ ఇచ్చే క్రమంలో నవీన్ ఉల్ హక్.. మరోసారి కోహ్లీతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం లక్నో సూపర్ జెయింట్స్ చెందిన ఆటగాడితో కోహ్లీ మాట్లాడుతుండగా.. గంభీర్ జోక్యం చేసుకొని అతనితో గొడవ పెట్టుకున్నాడు.
ఐపీఎల్ 2024 సీజన్‌లోనే ఇది అత్యంత వివాదాస్పదమైన ఘటనగా నిలిచిపోయింది. ఈ విషయాన్ని కోహ్లీ, గంభీర్ మరిచిపోయినా.. నవీన్ ఉల్ హక్ సోషల్ మీడియా వేదికగా కొనసాగించాడు. ఆర్‌సీబీ, కోహ్లీని నేరుగా ప్రస్తావించకుండా కవ్వించాడు. తీవ్రంగా పరిగణించిన కోహ్లీ ఫ్యాన్స్..నవీన్ ఉల్ హక్‌తో పాటు గంభీర్‌కు చుక్కలు చూపించారు. వాళ్లు కనబడ్డప్పుడల్లా కోహ్లీ కోహ్లీ.. అంటూ గేలి చేశారు.

### నవీన్ ఉల్ హక్‌కు చుక్కలు..

వన్డే ప్రపంచకప్ సందర్భంగా భారత్ వర్సెస్ అఫ్గానిస్థాన్ మ్యాచ్‌లోనూ నవీన్ ఉల్ హక్‌ను కోహ్లీ ఫ్యాన్స్ గేలి చేశారు. అయితే అలా చేయవద్దని సూచించిన కోహ్లీ.. నవీన్ ఉల్ హక్‌ను హగ్ చేసుకొని గొడవకు ముగింపు పలికాడు. ఈ గొడవ కారణంగా గంభీర్‌పై లక్నో వేటు వేయగా.. అతను కేకేఆర్ మెంటార్‌గా బాధ్యతలు చేపట్టాడు. తాజా సీజన్‌లో ఆర్‌సీబీ వర్సెస్ కేకేఆర్ మధ్య జరిగిన మ్యాచ్‌లో గంభీర్.. కోహ్లీని హగ్ చేసుకొని తమ గొడవకు ముగింపు పలికాడు.

# శనిగాడు అంటూ ప్లేయర్‌ను అవమానించిన రవిచంద్రన్ అశ్విన్?



ఐపీఎల్ 2024 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తొలి పరాజయాన్ని చవి చూసింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో బుధవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో మట్టికరిచింది. ఈ సీజన్‌లో ఈ జట్టుకు ఇదే తొలి ఓటమి. సొంతగడ్డపై 196 పరుగుల భారీ స్కోర్ సాధించినా దాన్ని కాపాడుకోలేకపోయింది.
తొలుత బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్.. నిర్ణీత 20 ఓవర్లల్లో మూడు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. రియాన్ పరాగ్, కేప్టెన్ సంజు శాంసన్ ఈ మ్యాచ్‌లో కూడా హాఫ్ సెంచరీతో అదరగొట్టారు. 38 బంతుల్లో రెండు సిక్సర్లు, ఏడు ఫోర్లతో సంజు శాంసన్ 68, 48 బంతుల్లో అయిదు భారీ సిక్సర్లు, మూడు ఫోర్లతో రియాన్ పరాగ్ 76 పరుగులు చేశారు.
చివరి ఓవర్‌లో షిమ్రాన్ హెట్మెయిర్ మెరుపు ఇన్నింగ్ ఆడాడు. అయిదు బంతుల్లో ఒక సిక్సర్, ఒక ఫోర్‌తో 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం ఛేజింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లల్లో 199 పరుగులతో విజయఢంకా మోగించింది. ఈ క్రమంలో ఏడు వికెట్లను కోల్పోయింది.
తొలి వికెట్ భాగస్వామ్యానికి శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ ఏకంగా 64 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించి శుభారంభం చేసినప్పటికీ.. టాప్, మిడిలార్డర్ బ్యాటర్లు విఫలం కావడం వల్ల గుజరాత్ టైటాన్స్ ఓ దశలో ఓటమి కోరల్లో చిక్కుకున్నట్టు కనిపించింది. చివర్లో రషీద్ ఖాన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 11 బంతుల్లో నాలుగు బుల్లెట్ల వంటి ఫోర్లతో 24 పరుగులతో జట్టును విజయతీరాలకు చేర్చాడు.
ఈ మ్యాచ్‌లో రవిచంద్రన్ అశ్విన్ వివాదాస్పదంగా వ్యవహరించడం హాట్ టాపిక్‌గా మారింది. ఇన్నింగ్ 17వ ఓవర్‌ను వేశాడు అశ్విన్ ఆ ఓవర్ రెండో బంతి వేయడానికి ముందు- అశ్విన్ ఫీల్డింగ్ కొన్ని మార్పులు చేశాడు. ఆ సమయంలో షార్ట్ థర్డ్ మ్యాన్ దిశగా ఉన్న ఫీల్డర్‌ను వెనక్కి వెళ్లాలంటూ అసహనంగా మాట్లాడాడు.
ఆ శనిగాడిని వెనక్కి వెళ్లి నిలబడమని చెప్పు.. అంటూ సంజు శాంసన్‌కు గట్టిగా చెప్పాడు. దీనితో అతను వెంటనే ఆ ప్లేయర్‌ను వెనక్కి వెళ్లి నిల్చోరా రేయ్ అంటూ అరిచాడు. అశ్విన్ గట్టిగా మాట్లాడటం- నాన్ స్ట్రైకింగ్ ఎండ్ స్టంప్స్‌కు అమర్చిన మైక్‌లో రికార్డయింది. రాజస్థాన్ జట్టులో రవిచంద్రన్ అశ్విన్, సంజు శాంసన్‌కు మాత్రమే తమిళం తెలుసు.
ఈ మ్యాచ్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయిన విషయం తెలిసిందే. తన నాలుగు ఓవర్ల కోటాలో 40 పరుగులు ఇచ్చాడు. అశ్విన్ వేసిన 17వ ఓవర్‌లో ఒక సిక్సర్, ఒక బౌండరీతో సహా 17 పరుగులను పిండుకున్నారు బ్యాటర్లు. గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌పై పట్టు సాధించడానికి ఈ ఓవరే కీలకంగా మారింది.



# సోదరుడి చేతిలో రూ.4.3 కోట్ల మేర మోసపోయిన పాండ్యా బ్రదర్స్

టీమ్ఇండియా స్టార్ క్రికెటర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా సోదరుడు వైభవ్ పాండ్యా అరెస్ట్ అయ్యాడు. పాండ్యా సోదరులు కృనాల్, హార్దిక్ పాండ్యాలను మోసం చేసిన కారణంగా ముంబై పోలీసులు వైభవ్‌ను అరెస్ట్ చేశారు.
ముంబై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాండ్యా సోదరులు 2021లో పాలిమర్ బిజినెస్ పెట్టారు. ఈ వ్యాపారంలో హార్దిక్, కృనాల్ ఒక్కొక్కరికి 40 శాతం వాటా ఉంది. ఇక వైభవ్ వాటా 20 శాతం. ఈ బిజినెస్ రోజూవారీ కార్యకలాపాలను వైభవే చూసుకునేవాడు. అయితే వైభవ్ పాండ్యా తన సోదరులకు తెలియకుండా సొంతంగా ఇదే తరహా బిజినెస్ మరొకటి మొదలుపెట్టాడు. దీంతో పాత బిజినెస్‌కు లాభాలు తగ్గి ఏకంగా రూ. 3 కోట్ల మేర నష్టం వాటిల్లింది.
అంతేకాదు ఎవరికీ తెలీకుండా తన లాభాల వాటాను 20 నుంచి 33 శాతానికి పెంచుకున్నాడు. కొత్త బిజినెస్ కోసం పాత బిజినెస్ నుంచి కోట్ల రూపాయల నిధులు తన ఖాతాలోకి మళ్లించాడు. హార్దిక్, కృనాల్ సంతకాలను ఫోర్జరీ చేసి రూ. 4.3 కోట్లు మేర మోసం చేశాడు. ఇది గమనించిన పాండ్యా సోదరులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు వైభవ్‌పై చీటింగ్, ఫోర్జరీ కేసులు నమోదు చేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ముంబై పోలీసులు వెల్లడించారు. ఇక పాండ్యా సోదరులు ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే.




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# 'మా' మీ తాతల జాగీరా?!




హైదరాబాద్,నేటిధాత్రి:

మా...మూవీ ఆర్టిస్టు అసోసియేషన్...ఇది సినీ నటులకు సంబంధించిన పెద్దన్న పాత్ర పోషించాల్సిన సంస్థ. నటీనటులకు సంబంధించినంత వరకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన సంస్థ. మూవీ ఆర్టిస్టు అసోసియేషన్‌లో మా.. అన్న పదం వచ్చేలా పేరును పెట్టారు. అంటే నటీనటులకు కన్న తల్లి లాంటి కళామతల్లిని గుర్తు చేసుకునేలా పేరును పెట్టుకున్నారు. ఇంత వరకు బాగానే వుంది. కాని అది ఆంధ్రా మూవీ ఆర్టిస్టు అసోసియేషనా..లేక తెలుగు ఆర్టిస్టు మూవీ అసోసియేషనా? అన్నది ప్రపంచానికి తెలియాల్సిన ఆవశ్యకత వుంది. తెలంగాణకు చెందిన నటులకు న్యాయం జరగాల్సిన అవసరం వుంది. మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ 1993లో ఏర్పాటు చేశారు. ఇప్పటికి ముప్పై సంవత్సరాలు దాటింది. తొలి అధ్యక్షుడుగా చిరంజీవిని ఎన్నుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మూవీ ఆర్టిస్టు అసోసియేషన్‌కు 15 సార్లు ఎన్నికలు జరిగాయి. ఒక్కొక్కరు ఒకటికి రెండుసార్లు, అధ్యక్షులుగా పనిచేశారు. చిరంజీవి తర్వాత కృష్ణ రెండు సార్లు పదవి చేపట్టారు. తర్వాత మురళీ మోహన్ రెండుసార్లు, నాగార్జున, మోహన్ బాబు, నాగబాబు, రాజేంద్ర ప్రసాద్, శివాజీ రాజా, నరేష్, మంచు విష్ణు. ఇంత మంది అధ్యక్షులలో ఒక్కరైనా తెలంగాణ నటుడున్నారా? మూవీ ఆర్టిస్టు అసోసియేషన్‌లో అందరూ హీరోలనే ఎంపిక చేశారనుకుందాం! మరి నాగబాబు హీరో కాదు. శివాజీ రాజా హీరో కాదు. ఇక జనరల్ సెక్రటరీలకు కూడా తెలంగాణ వాళ్లు పనికి రాకుండాపోయారా? అలీ లాంటి కమెడియన్‌లు జనరల్ సెక్రెటరీలయ్యారు. వైఎస్. ప్రెసిడెంట్లకు కూడా తెలంగాణ ఆర్టిస్టులు ఎవరూ పనికి రాలేదా? మూవీ ఆర్టిస్టు అసోయేషన్ అంటే నటులకు సంబంధించిన సంస్థ. మరి ఆ సంస్థకు అధ్యక్షుడయ్యే అర్హత ఏ తెలంగాణ నటుడికి లేకుండాపోయిందా? ఇంత వివక్షణా? నువ్వు కాకపోతే నేను..నేను కాకపోతే నువ్వు..మనిద్దరం కాకపోతే మన తమ్ముళ్లు, కొడుకులు, స్నేహితులు ఇందుకేనా మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ఏర్పాటు చేసింది. మొత్తం సభ్యుల సంఖ్య మొత్తం900. ఇందులో పొరుగు రాష్ట్రాలకు చెందిన నటులు కూడా వున్నారు. ప్రకాశ్‌రాజ్ లాంటి వారు కూడా ప్రెసిడెంటు అయ్యేందుకు ఈ సోకాల్డు పెద్దలు సహకరించారు. కాని తెలంగాణ నటులను అవకాశం ఇవ్వలేదు. వారిని ముందుకు తీసుకురావడానికి మనసు రాలేదు. ఇంతకన్నా దుర్మార్గం వుంటుందా? ఇంతకన్నా వివక్ష మరేమనా వుంటుందా? మూవీ ఆర్టిస్టు అసోసియేషన్‌లో తెలంగాణకు చెందిన నటులకు కనీసం 2శాతానికి మించి సభ్యత్వం లేదు. వారికి ఎలాంటి గుర్తింపు లేదు. తెలంగాణలో సినిమా ఇండస్ట్రీ వుంది. ఆంధ్రా నటుల పెత్తనం మాత్రమే సాగుతుంది. తెలంగాణ భూములను ప్రభుత్వాలు కేటాయిస్తాయి. తెలంగాణలో సినిమాల నిర్మాణం చేపడతారు? తెలంగాణ ప్రభుత్వం నుంచి రాయితీలు తీసుకుంటారు.

## ఉమ్మడి రాష్ట్రంలో ఇంకా దుర్మార్గమైన పరిస్థితులే వుండేవి.

ఇప్పుడైనా తెలంగాణ నటులకు కనీస గుర్తింపు లేదు. కారణం సీమాంధ్రకు చెందిన పిడికెడు మంది పెత్తనం. నిజం చెప్పాలంటే చెన్నై నుంచి అక్కడి పెద్ద పెద్ద హీరోలు తరిమేస్తే వచ్చిన బాపతు..అక్కడి నుంచి దిక్కులేక హైదరాబాద్ చేరుకున్నారు. తమ ప్రాంతం, యాస, కులం తప్ప తెలంగాణకు సినీమాలో ఛాన్సే లేదా? వుండదా? అసలు మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ అనేదేమైనా మీ తాతల జాగీరా? ఇది మరీ విచిత్రంగా వుంది. 2021 తర్వాత జరిగిన ఎన్నికల్లో గెలిచిన మంచు విష్ణు మరోసారి ఏకగ్రీవంగా ఐదేళ్లపాటు అధ్యక్షుడిగా కొనసాగేందుకు జనరల్ బాడీ నిర్ణయం తీసుకున్నదట. ఇంతకన్నా దౌర్భాగ్యమేమైనా వుందా? అంటే ఇదంతా అందరూ కలిసి ఆడుతున్న దొంగ నాటకం. ఇందులో చిరంజీవి కుటుంబం నుంచి మొదలు అన్ని కుటుంబాల పాత్ర వుంది. ఉమ్మడి రాష్ట్రంలో మాత్రం కత్తులు దూసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత దోస్తులయ్యారు. లేని ప్రేమలు కల్పించుకొని, ఇంత కాలం దృతరాష్ట్ర కౌగిలి ఆలింగనాలు చేసుకున్నవాళ్లు కూడా ఒకటౌతున్నారు. తెలంగాణ వాళ్లు సినిమా రంగంలోకి దూరకుండా చూస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే అడ్డుకుంటున్నారు. అసోసియేషన్‌లోకి అసలే రాకుండా ఇలాంటి కొత్త ఎత్తుగడ వేసుకున్నారు. ఇక్కడ చిరంజీవి దగ్గర నుంచి మొదలు, అన్ని కుటుంబాలన్నింటికీ తెలంగాణ అంటే కోపం? అది వారు నిరూపించుకున్నదే...చరిత్రలోకి వెళ్తే అందరి జాతకాలు బైటకు వస్తాయి. కర్నాటక రాష్ట్ర నటుడు ప్రకాశ్ రాజ్ మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు కావడానికి ప్రోత్సహిస్తారు. వెనకుండి నడిపిస్తారే గాని, తెలంగాణ నటులకు మాత్రం మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ అధ్యక్షుడయ్యేందుకు మాత్రం సహకరించరా? వారిని ప్రోత్సహించరా? తెలంగాణకు చెందిన ఎంతో మంది గొప్ప సీనియర్ నటులున్నారు. ఎంతో మంది యువ నటులున్నారు. అసలు వారికి పాత్రలు ఇవ్వడమే గొప్ప అన్నంత దోరణిలో ఆదిపత్యం చేస్తారు. తెలంగాణ వాళ్లే ప్రత్యేకంగా సినిమా తీస్తే ఆంధ్రలో నడవకుండా చూస్తారు. ఆ సినిమాలను విడుదల కాకుండా అడ్డుకుంటారు. అదే పని తెలంగాణకు చెందిన వాళ్లు చేయడం మొదలు పెడితే ఆంధ్ర నటులు ఎక్కడుంటారు? తెలంగాణ ఉద్యమం, దాని స్వరూపం ఎలాంటిదో సినీ పెద్దలుగా చెలామణి అయ్యే చిరంజీవి లాంటి వారికి తెలియంది కాదు. ఉద్యమ సమయంలో ఆర్య2 అనే సినిమా పరిస్థితి ఏమైందో చిరంజీవికి బాగా తెలుసు.

## అసలు సామాజిక తెలంగాణ అంటే అర్ధమేమిటో తెలియని చిరంజీవి ప్రజారాజ్యం పెట్టి, తెలంగాణ ప్రజలను మభ్యపెట్టాలని, మోసం చేయాలని చూశాడు.

కాని ప్రజలు చిరంజీవి నమ్మలేదు. తెరమీద పాటలకు డ్యాన్సులు చేస్తుంటే చూసిన ప్రజలు చిరంజీవిని నాయకుడిగా ఒప్పుకోలేదు. ఓ జర్నలిస్టు సూటిగా సామాజిక తెలంగాణ అంటే అర్ధమేమిటంటే నీళ్లు నమిలిన చిరంజీవి...2009లో కేంద్రం తెలంగాణ ప్రకటన చేసిన వెంటనే జై సమైక్యాంధ్రా అన్నారు. తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. అయినా చిరంజీవి కుటుంబానికి తెలంగాణ సమాజం ఆదరిస్తూనే వుంది. తాను పుట్టిన నియోజకవర్గ ప్రజలే చిరంజీవిని తమ నాయకుడిగా అంగీకరించక చిత్తుగా ఓడించారు. అయినా చిరంజీవిలో మార్పు రాలేదు. తెలంగాణ పోరాటం గొప్పదనం గుర్తించలేదు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని గుర్తించలేదు. అందుకే తెలంగాణ ప్రకటన వచ్చిన వెంటనే ఆయన యూటర్న్ తీసుకున్నాడు. తెలంగాణకు ద్రోహం చేశాడు. చిరంజీవి తిన్నింటి వాసాలు లెక్కపెట్టినా, ఆ కుటుంబానికి చెందిన సినిమాలను ఆదరిస్తూనే వుంది. అయినా వారిలో మార్పు రాదు. ఇక తమ్ముడు పవన్‌కళ్యాణ్ తెలంగాణ ప్రకటన చేసిన తర్వాత 11 రోజులు అన్నం తినలేదు..నిద్ర పోలేదు అని స్వయంగా చెప్పారు. తెలంగాణ రావడం ఇష్టం లేదని చెప్పిన పవన్ కళ్యాణ్ చెప్పే సొల్లు పురాణం తెలంగాణ వింటూనే వుంది. జనసేన పేరతో ఆంధ్రప్రదేశ్‌లో రెండు చోట్ల పోటీ చేస్తే ఒక్క చోట కూడా గెలిచింది లేదు. అయినా తెలంగాణ మీద అక్కసు పోలేదు. సీమాంధ్రకు సపోర్టుగా నిలవడం మానడం లేదు. పైగా పవన్ కళ్యాన్ రెండు మూతుల పాము లాగా తెలంగాణలో పోరాటం గొప్పదంటారు? ఆంధ్రాకెళ్లి మన రాష్ట్రానికి అన్యాయం చేశారంటారు. అందుకే ఆయనను ఎవరూ నమ్మరు. తెరమీద పిచ్చిగంతులేస్తుంటే చూస్తుంటారు. అయినా వారికి వారే గొప్పగా ఫీలౌతుంటారు. ఇక మోహన్ బాబు హైదరాబాద్‌తో తెలంగాణకు సంబంధమే లేదన్న మూర్ఖ శిఖామణి. హైదరాబాద్ భూములన్నీ నైజాంలకు చెందనవంటూ తన అజ్ఞానాన్ని చాటుకున్నాడు. తెలంగాణ మీద పదే పదే విషం చిమ్మాడు. అలాంటి వారి చేతుల్లో సినిమా పరిశ్రమ వుండడంతో తెలంగాణ నటులకు న్యాయం జరుగుతుందా? ఇంకా వందేళ్లయినా సినిమాలలో తెలంగాణ ప్రాతినిద్యం పెరగదు. మూవీ ఆర్టిసు అసోసియేషన్‌లోకి దారులు తెరవరు. ప్రతిసారి అన్యాయమే జరుగుతోంది. తాజాగా తన కుమారుడు మంచు విష్ణు రెండోసారి అడ్డదారిలో ఐదేళ్లపాటు అధ్యక్షుడిగా పొడించుకున్నారు. దేవుని పేరు చెప్పి సత్యాల మాటును అసత్యాలు వల్లిస్తూ, కళామతల్లి అంటూ కబుర్లు చెబుతూ, తెలంగాణ నటులను ఎదకుండా అణచివేస్తున్నారు. ఇక తెలంగాణ సినీ సమాజం ఆంధ్రా పెత్తనాన్ని సహించే పరిస్థితుల్లో లేదు. తెలంగాణ నుంచి కూడా ఇప్పుడిప్పుడే హీరోలు వస్తున్నారు. ఆంధ్రా హీరోల వారసులను తలదన్నే హీరోలు వస్తున్నారు. వారి ఎదుగుదలను ఓర్వలేకపోతున్నారు. అణచివేసే కుట్రలు చేస్తున్నారు. అందుకే వారి వారసులకు కూడా సినిమా లేకుండాపోతున్నాయి. సినిమాలు ఆడకుండా బాక్సులు తిరిగి వస్తున్నాయి. ఇప్పటికైనా మారండి. లేకుంటే తెలంగాణ సినీ అసోసియేషన్ పోరును ఎదుర్కొవాల్సివస్తుంది. తెలంగాణలో మరో సినీ ఉద్యమం రుచి చూడాల్సివస్తుంది. రాజకీయ నాయకుల్లాగా తట్టాబుట్టా సర్ధుకోవాల్సివస్తుంది.

- నువ్వకాకపోతే..నేను కాకపోతే నువ్వు!
- ఆంధ్రా నటులే అధ్యక్షులా?
- తెలంగాణ నటులు అధ్యక్షులు కావొద్దా!
- మళ్ళీ మంచు విష్ణు ప్రెసిడెంటా?
- జనరల్ బాడీ నిర్ణయమని మళ్ళీ కొత్త కథా?
- మీకు మీరే ప్రకటించుకుంటే అసోసియేషన్ ఎందుకు?
- సభ్యులందరి తీర్మానం లేకుండా ఏకగ్రీవం ఎలా అవుతుంది?
- జనరల్ బాడీ ఏకగ్రీవం చేసేందుకు మా ప్రైవేటు అసోసియేషనా?
- పదేళ్ళు దాటుతున్నా తెలంగాణ నటుల ప్రాతినిధ్యం వుండదా?
- మా అసోసియేషన్ అధ్యక్షుడుగా తెలంగాణ నటులు వద్దా!
- మూడేళ్ళ క్రితం చెప్పిన బిల్డింగ్ ఏదీ?
- మరో ఐదేళ్లు ప్రకటించుకోవడానికి కనీస అర్హత ఏమిటి?
- తెలంగాణ వ్యతిరేకులదే ఇంకా మా లో పెత్తనమా?
- తెలంగాణపై విషం చిమ్మిన మోహన్ బాబును మా నుంచి తరిమేయాలి.
- హైదరాబాద్ తెలంగాణది కాదన్న మోహన్ బాబు మా సభ్యత్వం తొలగించాలి.
- వెంటనే విష్ణును ఆ పదవి నుంచి తొలగించాలి.
- సమైక్యాంధ్ర అన్న చిరంజీవికు కుటుంబానికి మా లో చోటు లేకుండా చేయాలి.
- అది ఆంధ్రా అసోసియేషనా?
- తెలుగు సినిమా అసోసియేషనా?
- తెలంగాణ వారికి ప్రాతినిధ్యం లేదా?
- తెలంగాణ వచ్చినా ఇంకా మీ పెత్తనమేనా!
- ఎన్నికల లేకుండా విష్ణు ఏకగ్రీవం అయ్యారా?
- మీరు, మీరు కుమ్మక్కై నాటకాలాడుతున్నారా?
- తెలంగాణ కన్నెర్ర చేసేదాకా చూసుకుంటారా?
- మా అధ్యక్ష పదవి తెలంగాణ నటులకివ్వాలి.
- సివిఎల్ లాంటి సీనియర్‌ను ప్రెసిడెంట్ చేయాలి.
- **తెలంగాణ నటులంతా ఏకం కావాలి.**
- **మా అసోసియేషన్ లో కీలకం కావాలి.**
- **అసోసియేషన్‌లో పూర్తి స్థాయిలో తెలంగాణ నటుల భాగస్వామ్యం వుండాలి**

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999